..OOMI Phones: Editorial—74003
SECUNDERABAD ANDHRA PRADESH Office—Three Lines 72124

Reg. H. 309

ఉదయం * *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
క్యాబినెట్ 249 చెం.మీ. వరకు చెం.మీ. కు 3-00
కాంట్రాక్టు 250 చెం.మీ. 12 నెలలకు .. 2-00
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు } చెం.మీ. 4-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు } పర్ లైన్ లెక్కన
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక పట్టణం	పోస్టు	విదేశం
	ద్వారా	ద్వారా	ద్వారా
సంవత్సరానికి	40-00	44-00	50-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-30	3-85	4-45

వివరాలకు: సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి 8 : సంచిక 54 * సికిందరాబాద్ 25.11.1967 శనివారం * 6 పేజీలు : 10 పైసలు

కలకత్తా విద్యార్థులపై పోలీసుల కాల్పులలో నలుగురు మరణం

బెంగాల్ సార్వత్రిక సమ్మె పరిసమాప్తి

కలకత్తా, నవంబర్ 24 (పి టి ఐ)
ఐక్యసంఘటన మంత్రివర్గం బర్తరఫ్ పట్ల నిరసనగా బెంగాల్ లో రెండురోజుల సార్వత్రిక సమ్మె హర్తాల్ నేడు వేకఝామున ముగిసినది.

రైళ్లవారుతుండగానే క్రమంగా పాసులు, బజార్లు తెరిచారు.

టాక్సీలు, బార్లు రవాణా లారీలు రాకపోకలు పూర్తి అయినాయి. ప్రభుత్వ బస్సులు ట్రాములు తిరిగి వీధులలో కనిపించాయి

దూర ప్రాంతాల రైళ్ళు లోకల్ ట్రెయిన్లు యథా ప్రకారంగా నడుస్తున్నాయి

ఎయిర్ ఇండియా విమానసర్వీసులను నేడు పునః పారంభించారు.

గత 48 గంటలలో కలకత్తాలో పోలీసులు 15 సందర్భాలలో కాల్పులు జరిపారు. మొత్తం 83 రౌండ్లు కాల్చారు

ఈ రెండురోజుల సంఘటనలలో కనీసం 160 మంది గాయపడినారు. 36 మంది పోలీసులకు గాయాలు తగిలినవి

తుపాకీ గుండ్ల వల్ల గాయపడిన 24 మందిని ఆసుపత్రులలో చేర్చారు అందులో ఒకరు తర్వాత చనిపోయారు.

94 మంది రౌడీలతో సహా మొత్తం 900 మందిని వివిధ సంఘటనలలో అరెస్టు చేశారు.

కొన్నిప్రాంతాలలో తీవ్ర ఘర్షణల ఫలితంగా కర్ఫ్యూ కొనసాగింపు

కలకత్తా నవంబర్ 24 (పి టి ఐ)
కలకత్తా నగర మధ్యలోనుజాదవపూర్‌లోను నేడు విద్యార్థుల ప్రదర్శనలు హింసాత్మకంగా పరిణమించడంతో పోలీసులు మూడు సందర్భాలలో ఐదు రౌండ్లు కాల్పులు జరిపగా ముగురు మరణించారు మరోఆరుగురికి బులెట్ గాయాలు తగిలాయి.

వీరిలో నగరం కలకత్తా నగర మధ్యలోను ఒకరు జాదవపూర్‌లోను మరణించారు ఒకరు కాల్పులు జరిపిన చోటనే మణి చారు. ఇద్దరు ఆసుపత్రిలో చేర్చిన తరువాత ఒకడు అసువులు తీసుకొని వెళ్ళుతుండగా దారిలో మరణించారు

24 పరిగణాలోని జాదవపూర్ లో జాదవపూర్ విశ్వవిద్యాలయావరణ సమీపాన నేటి మధ్యాహ్నం విద్యార్థుల మూకగ పోలీసుల వాహనాలపై పడినదే కాబులు ఇతర ప్రేలుడు ఆయుధాలతో దాడి చేశారు ఈ మూకను చెదరగొట్టడానికై పోలీసులు రెండు రౌండు కాల్పులు జరిపారు.

మ్యాక్సిమ్ కాలేజీల విద్యార్థులు నేడు రాష్ట్రమంతటా సమ్మెజరిపినట్లని నగరం లోని విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. "ఐక్యసంఘటన ప్రభుత్వ బర్తరఫ్ పట్ల నిరసనగా ఈ సమ్మె జరిగింది.

ఐక్యసంఘటన నేడు సమావేశమై "ఉద్యమాన్ని కొనసాగి చడానికి అనువైన చర్యలు గైకొనాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేసింది

నగరం లో పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదని కలకత్తా పోలీస్ కమిషనర్ శ్రీ పి కె సేన్ నేటి రాత్రి విలేకరులసమావేశం లో చెప్పారు

నేడు హిందూ పండుగ దహనకాండ మధ్యాహ్నం తరువాత ప్రారంభమైనాయి విద్యార్థులు ఊరేగింపుగా వెళ్ళుతూ మూడుబస్సులను తగులబెట్టారు

పిల్లాలోనున్న పోలీసులపై కొందరు ఇటుకలు రువ్వారు వారిని తరుమడానికి పోలీసులు ప్రయత్నించగా పోరాటం జరిగింది మీర్జాపూర్ స్ట్రీట్ లోను అప్పర్ సర్క్యులర్ రోడ్డులోను పోలీసులపై తీవ్రంగా దాడి జరిగినప్పుడు జరిగిన కాల్పులో ఒకడు మరణించాడు

కాలేజి స్ట్రీట్-మహాత్మా గాంధీ రోడ్ సిలా ప్రాంతమంతా యుద్ధరంగంగా మారినట్లయింది. ఇటుకలతో పోలీసుల పై తీవ్రంగా రాళ్ళు జరిగింది లాలాబజార్ సుడి అదనపు పోలీసు బలగాన్ని రప్పించవలసి వచ్చింది వారిపై కూడా ఇటుకల వర్షం కురిసింది

మహాత్మా గాంధీ రోడ్డుపై బస్సుకు నిప్పు పెట్టుతున్న వారిపై కాల్పులు రౌండ్లు కాల్పులు జరిగాయి ఇద్దరు

(మిగతా రేవు పేజీలో)

ముఖ్యమంత్రి నేడే నగరానికి రాక

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ నవంబర్ 24

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆయన సతీమణి శ్రీమతి రాధమ్మతోపాటు రేపటి వివాహంలో ఢిల్లీ నుండి ఇక్కడికి వస్తున్నారు.

శ్రీమతి రాధమ్మకుటుంబీకుల కోసమై వారు గత రెండువారాలనుండి లండన్‌లో ఉన్నారు ఆమె ఇప్పుడు పూర్తిగా కోలుకొన్నారు.

సి.ఐ.ఎ. కలాపాలపై రాజ్యసభలో ఒక రోజు చర్చకు నిర్ణయం

న్యూఢిల్లీ నవంబర్ 24 (పి.టి.ఐ)
ఒకప్పుడు ఇండియాలోని అమెరికా రాయబార కార్యాలయం లో పనిచేసిన జాన్ స్మిత్ భారతదేశం లో అమెరికా గూఢచారి సంస్థ సి ఐ ఎ కార్యకలాపాలను గురించి వెల్లడించిన విషయాలను రాజ్యసభ చర్చిస్తుంది.

ఈ విషయం పై ఒక రోజంతా చర్చ జరిగాలని అవసరమైతే రాజ్యాంగ రహస్య సమావేశం జరిపి ఈ విషయాన్ని చర్చించాలని సభ్యులు చేసిన సూచనను హోమ్ మంత్రి అంగీకరించారు

మాజీ సి. ఐ. ఎ ఉద్యోగిగా జాన్ స్మిత్ సోవియట్ యూనియన్‌కు వెళ్ళిపోయి సి. ఐ. ఎ. కార్యకలాపాలను గురించి అక్కడ వెల్లడించిన ఆశ్చర్యకర విషయాలను సభ దృష్టికి తీసుకువస్తూ శ్రీ ఎ డి మణి ఒక తీర్మానం సమర్పించారు. రహస్య విచారణ జరిపి చదానికిగాను ప్రభుత్వం ఒక కమిటీని నియమించాలని శ్రీ మణి సూచించారు.

సైనికవాదులు మంత్రులు పార్లమెంట్ సభ్యులు అర్నబ్లిస్టులు పై కూడా జాన్ స్మిత్ వ్యాపంలో ఆరోపణలు ఉన్నందున విచారణ జరిపించాలని శ్రీ మణి కోరారు.

ఈ విషయమై చర్చ జరపడానికి తన కేమి అభ్యంతరం లేదనీ, అయితే, తనంతట తాను గూఢచారిగా పనిచేసానని చెప్పుకుంటున్న వ్యక్తి కథనంలో ఉద్దేశాన్ని గురించికూడా సభ్యులు జాగ్రతగా వ్యవహరించాలని హోమ్ మంత్రి అన్నారు. అంతర్జాతీయ రంగంలో గూఢచర్యలకేవి పరిహాసాలు పనిచాటిని గురించి ఎప్పటికప్పుడు జాగ్రత చర్యలు తీసుకోవడమే మార్గమని శ్రీ చవాన్ అన్నారు.

కమిషన్ ను నియమించాలన్న సూచనను శ్రీ భూపేష్ గుప్తాకూడా బలపరిచారు.

డాక్టర్ రామనుజాగ్ సింగ్ పై వస్తున్న ఆరోపణలను సమ్మతించని తన ప్రసంగంలో శ్రీ చవాన్ స్పష్టం చేసారు

అతివాద కమ్యూనిస్టు పార్టీని నిషేధించే యోచన లేదు

లోక్‌సభలో మంత్రి శుక్లా ప్రకటన

న్యూఢిల్లీ నవంబర్ 24 పి. టి. ఐ.
అతివాద కమ్యూనిస్టుపార్టీని నిషేధించే విషయం పరిస్థితం ప్రభుత్వం యోచించడంలేదని లోక్‌సభలో వ్యవహారాల శాఖ సెట్ మంత్రి వి సి శుక్లా నేడు లోక్ సభలో ప్రకటించారు

అయితే ఆ పార్టీ సభ్యుల కార్యకలాపాలపై ప్రభుత్వ నిఘా ఉన్నదనీ అవసరమైన సందర్భాలలో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం తదితర చట్టాల కింద తగు చర్యలు గైకొనగలమనీ ఆయన వివరించారు

కలకత్తాలో ఇటీవల జరిగిన ఒక సభలో వో అనుకూల వివాదాలు చేయడం తీవ్రవాద లోకూడా ఇటువంటి వివాదాలు గల పోస్టర్లు గోడలపై అంటించడం తీవ్రమైన విషయమని పేర్కొన్నారు

దేశద్రోహం విధ్వంసకర విధానాలు మావో అనుకూల విధానాలు అవలంబిస్తున్న అతివాద కమ్యూనిస్టుపార్టీపై చర్య తీసుకోవడానికి ప్రభుత్వం ఆలోచిస్తూ ఉన్నదా అని జనసంఘ సభ్యులు శ్రీ కాయ్ శ్రీ నన్దేరి లాల్ లేవనెత్తిన ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి పైవిధంగా చెప్పారు.

ఆంధ్రలో ఐ. జి. పి. గా పనిచేసిన అధికారిపై ఆరోపణల దర్యాప్తు

రాజ్యసభలో చవాన్ వెల్లడి

న్యూఢిల్లీ నవంబర్ 24, యు యన్ ఐ
ఆంధ్రప్రదేశ్ పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ పనిచేసిన అధికారి పై వచ్చిన ఆరోపణలపై కేంద్రప్రభుత్వం పరిశీలిస్తోందనీ వ్యవహారాల కేంద్రమంత్రి (పి బి) అధికారులు దర్యాప్తు పూర్తిచేస్తారని రాజ్యసభలో నేడు శ్రీ యశ్వంతరావు చవాన్ ప్రకటించారు.

అధికారాన్ని దుర్వినియోగ చేసి అధికంగా ఆస్తి సమకూర్చుకున్నారన్న ఆరోపణపై ఈ దర్యాప్తు జరుపుతున్నది

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అసెంబ్లీపార్టీ నాయకత్వ ఎన్నిక తిరిగి వాయిదా

భోపాల్ నవంబర్ 24 పి టి ఐ)
మధ్యప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభ్యుల పార్టీ నూతన నాయకుని ఎన్నిక ఇక్కడి పార్టీ కార్యాలయంలో జరిగిన తేదీ తరువాత ఎన్నిక జరుగుతుంది

అంతర్విభేదాలే ఐక్యసంఘటన ప్రభుత్వాల పతనానికి కారణం

బెంగాల్‌లో చర్యకు ఇందిర సమర్థన కేంద్రంపై లోక్‌సభలో అవిశ్వాస తీర్మానం ఓటమి

న్యూఢిల్లీ నవంబర్ 24
పి.టి.ఐ యు ఎన్ ఐ

పశ్చిమ బెంగాల్‌లో గవర్నర్ కొన్ని చర్యలు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు సమర్థించారు ఐక్యసంఘటన ప్రభుత్వాలు తమ అస్తిత్వ విశేషాల మూలంగానే విచ్ఛిన్నమవుతున్నాయని ఆమె చెప్పారు ఆమె ప్రతిపక్షాల పై వచ్చిన అవిశ్వాస తీర్మానంపై చర్చకు ప్రధాని సమాధానం చెప్పిన తరువాత లోక్‌సభ ఈ తీర్మానాన్ని తోసివేసింది ఈ తీర్మానానికి అనుకూలంగా 88 వోటు లాగా వ్యతిరేకంగా 2 వోటు వచ్చాయి

ఈ తీర్మానంపై మూడు రోజుల చర్చ జరిగింది ఈ చర్చలో ప్రతి పక్షాలు తమ విమర్శలకు ఈ సమాధానం శ్రీమతి గాంధీ ఇచ్చారు

శ్రీమతి బెంగాల్ పరిస్థితిని బర్తరఫ్ చేయడమే ఈ తీర్మానం పరిస్థితిని పక్కకు మళ్ళించడానికి మొత్తానికి అయ్యే ముందే ఈ తిరస్కరణకు వ్యతిరేకం అని ఈ తీర్మానాన్ని ఒక ఘటనగా తీసుకోకూడదని చర్చలో పాల్గొనడానికి వీలుగా తీర్మానం ఉద్దేశ్యాన్ని కొద్ది విస్తరించారు

శ్రీమతి బెంగాల్ పరిస్థితి

పంచాంగం

శనివారం - నవంబర్ 25

స్వస్తిశ్రీ చాంద్రమాన ప్లవంగనామ సంవత్సర కార్తీక కృష్ణ అష్టమి సాయంత్రం గం. 5-20 నిం॥ వరకు. తదుపరి నవమి మళ్ళ శుక్రవారం గం. 2-12 నిం॥ వరకు. తర్వాత పుబ్బ నక్షత్రం రాత్రి గం. 9-55 నిం॥ నుండి గం. 11-28 నిం॥ వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీక్యులేవ 5 కూ, క్షౌరకర్మ సంబంధివిషయములకూ, వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలుచేయుటకూ, గృహప్రవేశయందు మార్పులకూ శుభములు కాదు.

మధ్యాహ్న సాయంసమయములు వ్యాపార సంబంధ విషయములకూ, సంగీత, నాటక, చలనచిత్రరంగ సంబంధ విషయములకూ, బహిరంగ సభలకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీక్యులేవకూ, బంధుమిత్రులు నుండి సహాయం పేక్షకూ శుభములు కాదు.

వ్యాపారరంగం:- వేడి బంగారములు, స్టాకులు, షేర్లు యథాతథముగా నుండును. మూలిక, మూలిగింజలు, ప్రత్తి, జనపనార, ధర తగ్గును.

ఆంధ్రభూమి

శనివారం, 25 నవంబర్ 67

అరువుతెచ్చుకున్న అలంకారాలు

మన కేంద్ర పాలకులకు చిరకాలంగా కొన్ని అలవాటులే దా విశ్వాసాలు ఉన్నాయి అని ఎవరికీ లాభరంకావు. ఆ అలవాటుల పుడిగుండాలలోపడి వారు ఏకకాలంలో అనేక కార్యక్రమాలను అమలుజరుపుతున్నారు. ఫలితంగా ఏ ఒక్క కార్యక్రమానికి న్యాయం చేకూర్చలేకపోతున్నారు.

అంతేకాదు. వ్యవహారమంతా ఒకానొక రటులో పడిపోయి నిర్మాణాత్మకమైన విధంగా ఆలోచించడానికి అవకాశం లేకుండా పోయింది. మితిమీరిన ప్రచారం కారణంగా ప్రజలు కూడా ఆలోచించే శక్తిని కోల్పోయారు ఇప్పుడు మనం ఎక్కడ చారితప్పామో తెలుసుకోడానికి కూడా వీలులేని పరిస్థితి ఏర్పడినది.

శ్రీ మొరార్జీదేశాయ్‌వంటి వ్యక్తి వివిధ అంశాలపై గట్టి అభిప్రాయాలు. అచంచల విశ్వాసాలుకల వ్యక్తి కూడా ఈ ప్రవాహానికి ఎదురీదడానికి సాహసించలేని స్థితిలో ఉన్నారు. పదవిని, అధికారాన్ని నిలబెట్టుకోవాలంటే మరోమార్గం లేదు మరి.

తన అభిప్రాయాలను దేశమంతా వ్యతిరేకించినప్పటికీ, చలించక ఏకాకిగా నిలబడి పోరాడవలసివచ్చినప్పటికీ వెనుదీయక దృఢంగా ఉండాలంటే ప్రతివ్యక్తిగాంధిమహాత్ముడు కాడుకదా? మహాత్ముని విషయం వేరు ఆయన వ్యక్తిత్వం వేరు తన విశ్వాసాలే తన సహచరులుగా ముందుకు సాగిపోవడం ఆయనకే చెల్లినది. కాని ఆయనకూడా చివరిరోజులలో కొంత రాజీ మార్గాన్ని అవలంబించక తప్పలేదు. తన విశ్వాసాలకు వ్యతిరేకమైన నిర్ణయాలను అంగీకరించక తప్పలేదు.

రెండు మూడు రోజులక్రితం శ్రీ మొరార్జీ దేశాయ్ పార్లమెంట్‌లో చేసిన ఒక ప్రకటనను చదివినప్పుడు ఈ భావాలు ఎవరికైనా కలుగుతాయి. మరి కొన్నేళ్లవరకు మనకు విదేశీ సహాయం అవసరమని ఆయన అన్నారు. అంటే విదేశీ సహాయం లేనిదే గడవదు అని ఆయన భావం.

రెండు దశాబ్దాలు గడిచినప్పటికీ మనం ఇంకా చిక్కులలో నుంచి బయటపడలేదు. ఒక జాతిగా మనం ఇంకా మన కాళ్లపై నిలబడగల స్థితిలో లేము. దేశంలో ప్రతిభావంతులకు, నిపుణులకు కొరతలేదు వనరులలేమికూడాలేదు. మరి లోపం ఎక్కడ ఉన్నది?

రాజకీయ స్వాతంత్ర్యం లభించగానే మన పాలకులు పశ్చిమ రాజ్యాల సర్వసమృద్ధిని, సంపదను చూచి వీలైనంత త్వరలో మనము కూడా ఆ స్థితిని అందుకోగలగాలని వెంటనే నిర్ణయించుకున్నారు.

"జీవన ప్రమాణాలు పెంచాలి" అన్న కోరిక వారిని బలంగా పట్టుకున్నది. లక్ష్యం మంచిదే. పంచవర్ష ప్రణాళికలు ప్రారంభించారు. అవి మంచివే

కాని పాలకవర్గం ప్రజల విశ్వాసాలను, శక్తిని తక్కువగ అంచనావేశారు. అందుకే విదేశాలకు వెళ్లి ఋణ సేకరణ ప్రారంభించారు. ప్రతిదేశాన్ని అర్థించారు. దొరికినంత సొమ్ము పట్టుకవచ్చారు. అంతటితో ఆగలేదు ఎలా అభివృద్ధి చెందాలో మనకు నేర్పడానికి విదేశాలనుండి లెక్కలేనంత మంది "నిపుణులను"కూడా దిగుమతి చేసుకున్నారు. ఒక చిన్న కోళ పెంపకం కేంద్రం ప్రారంభించడానికి పాడికేంద్రం ప్రారంభించడానికికూడా విదేశనిపుణులమీద ఆధారపడే దుస్థితికి దేశాన్ని దిగజార్చారు

మనపై మనకే విశ్వాసం గౌరవం లేనందానికి ఇంతకంటే నిదర్శనము ఏమికావాలి? విదేశసహాయ అవసరంలేని అభివృద్ధి కార్యక్రమాలుకూడా ఉంటాయని మన ప్రభుత్వం ఊహించగల స్థితిలోకూడా లేదు. విదేశసహాయం రాకపోతే అభివృద్ధి కుంటుపడుతుంది. ప్రభుత్వం అవలంబిస్తున్న ఈ వైఖరి ప్రజలలో ఒకరకం మనోభావాన్ని కల్పించినది. ఆత్మవిశ్వాసం దెబ్బతిన్నది ప్రభుత్వం విదేశసహాయంకోసం ఎదురుచూస్తే ప్రజలు ప్రభుత్వసహాయంకోసం కనిపెట్టుకు కూర్చుంటున్నారు

కృషిచేయాలన్న ఉత్సాహానికి బదులు ప్రజలలో దురాశ పెరుగుతున్నది. సుఖజీవనం అలవడినది. విదేశసహాయం నిలిచిపోగానే ప్రభుత్వం, ప్రజలు కూడా తికమక పడుతున్నారు విదేశ యాత్రికులకు అభివృద్ధి చిహ్నాలుగా చూపించడానికి ఈనాడు దేశంలోఉన్న భారీ ప్రాజెక్టులు ఫ్యాక్టరీలు దాదాపు అన్నీ విదేశీయులు నిర్మించినవే

ఆత్మవిశ్వాసం కోల్పోయి విదేశీయులపై అధికంగా ఆధారపడటమే నేటి మన ఇక్కట్లకు ముఖ్యకారణం విదేశీ సహాయం తీసుకోవడం నిలిపివేస్తే తప్ప స్వశక్తిపై, దేశీయ వనరులపై ఆధారపడటం ఆరంభిస్తే తప్ప దేశం బాగుపడదు.

కోసీ బరాజ్ క్రింద సాంద్రవ్యవసాయ పథకాలు

అసలే ఇరుక ప్రదేశములు. దానికి తోడు, ఒక చారి తెన్ను అంటూ లేకుండా ఎటుపడితే అటు వెళ్లువైశాల్యంగా కోసీనది పరదనీటిమూటలుగా చిత్తడి చేలుగా తయారయినాయి. యకరం రెండు మూడు వందల రూపాయలధరచెప్పినా కొనేనాధుడు కన్పించేవాడు కాదు మన్నుమూటలుగా. పట్టుదలతో ఓపికగా పాటుబడగల ఏ కొద్దిమంది రైతులో మాత్రం. నాపిరక్షణ అనవసార పండిస్తూ ఉండేవారు. ఉత్తర బీహార్ లో ప్రతి సంవత్సరం వరదల భీభత్సానికి గురి అవుతూ, మలేరియా వ్యాధికి ప్రసిద్ధి చెందిన పూర్ణియా, సహర్సా జిల్లాల కథ ఇది అయినే, విశ్వాసుల విహారంచేసే కోసీనదిపై నలబాజ్ నిర్మాణమవక పూర్వం నాటి మాట

బహుళార్థ సాధకమైన కోసీ ప్రాజెక్టుపై పని 12 వత్సరాలక్రితం మొదలయింది. మొత్తం 74 కోట్ల రూపాయలు ఖర్చయిన ఈ ప్రాజెక్టుమ. ప్రధానంగా "దుఃఖవాహిని"గా పేరుపొందిన ఆ నదిలో, ఎటా వరదలు రాకుండా నివారించడానికి మనవయిన పథకంగా రూపొందించారు. దీనిమేరకు హనుమాన్‌నగర్ దగ్గర, నదికిబరాజ్ నిర్మించారు. 20,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల పవర్ హౌస్ ఒకటి వరదగట్టు, ఇరువైపులా కాలవలూ ఏర్పాటవుతున్నాయి.

ఈ కుడి, ఎడమ కాలవలద్వారా మొత్తం 26 లక్షల యకరాలకు సాగునీరు సరఫరా చేయాలనిసంకల్పం. దాదాపు 150 మైళ్ల పొడుగున వేసిన వరదగట్టు మూలంగా, నదిలో వరదకు తొక్కే వరదినీరు హద్దులను మించకుండా కాపాడేందుకు వీలవుతున్నది బీహార్ లో వేసాక పొరుగున ఉన్న నేపాల్ లోనూ కూడా కలిపి 6 లక్షల 55 వేల యకరాలకు. ముంపు ప్రమాదం తొలగిపోయింది.

కోసీ తూర్పు కక్కాలవ, దానికి సంబంధించిన పిల్లకాలవలూ, ఈ పథకానికి విస్తరణగా చెప్పతగిన రాజ్‌పూర్ కాలవ పూర్తికావస్తున్నాయి. 1967-68లో ఈ కాలవలన్నిట్లోనుంచి చెరి, పదిలక్షల పైచిలుకు యకరాలు సాగవుతాయని భావిస్తున్నారు. 1970-71 వర్షేపరికి 20 లక్షల యకరాలకు సాగుకు నీరులభించగలదు. 1966 పెద్ద పంటకాలం ఆఖరయ్యేనాటికి బీహార్ రాష్ట్రమంతటా కలిపి 1 లక్షల యకరాలకు మాత్రమే నమ్మకంగా నీరులభించే పదుపాయాలున్నవి.

పూర్ణియా జిల్లాలో 1964 నుంచీ వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన పరిణామాలు ఆరంభమయినాయి. ఆ సంవత్సరం సుమారు 6,000 యకరాలలో సాగుకు నీరులభించింది. అలాంటిది 1965-66 లో, 62,000 యకరాలలో ఖరీఫ్ పంటలనూ, 2,000 యకరాలలో రబీ పంటలనూ, 8,000 యకరాలలో వేసవి పంటలనూ, సాగుచేశారు. ఇక నిరుడు, రెండు లక్షల యకరాలు పాగయినాయి.

సాగుకు నీరు సరఫరా చేసే పనుయానికే, 1965 లో, వ్యవసాయం తత్సంబంధమైన ఇతర రంగాలలో అభివృద్ధిని సాధించేనిమిత్తం సమగ్రమైన ఒకకార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. కోసీ ప్రాజెక్టు ద్వారా సరఫరా చేసే నీటిని రైతులు నిజంగా ఉపయోగించుకునే ప్రయోజనం పొందేట్లు చూడడానికై, ప్రాజెక్టు ఖర్చులోనే, పిల్లకాలవలకూ, లోతైనమా కూడా ఏర్పాటు చేశారు. భూములను చదునుచేసి సాగుకులాయక చేసుకునేందుకు ఋణాలు కూడా ఇచ్చారు.

బీడుపెట్టిన భూములను అభివృద్ధి పరిచి వేద్యానికి అనువుగా మార్చేట్లుగానూ. వరి చిన్నచిన్నవిగా ఉన్న కమతాలు కొన్నికొన్నిటిని సంఘటిత పరిచేట్లుగానూ రైతాంగాన్ని ప్రోత్సహించేందుకు నిర్విరామంగా ఉద్యమం సాగించారు. సాగుక్రిందకు వచ్చిన ఒకొక్కభూఖండాన్నీ, ఒక సాంద్ర వ్యవసాయ మండలంగా రూపొందించారు సహకార పరపతి విధానం మేరకు, రసాయనికపు చెరువులూ. మేలిరకం విత్తనాలు వంటి వాటిని, రైతాంగానికి సమకూర్చారు. అరంభంలో, ఇలాంటిమండలాలు 18టిని పూర్ణియా జిల్లాలోనూ, 9టినిసహర్సా జిల్లాలోనూ ఏర్పాటుచేశారు.

మామూలుగా సంవత్సరానికి ఒక్క పంటమాత్రం పండిస్తూఉండినవ్యవసాయదారులకు, ఖరీఫ్ పంటగా కాయగూరలనీ, రబీపంటగా గోధుమనూ, వేసవిపంటగా కాయగూరలనీ, మొక్కజొన్ననూ పండించడానికి తగుప్రోత్సాహం కల్పించడమయింది. స్వల్పకాలంలో పంటకువచ్చే పెచ్చు రాలుబడిని ఇవ్వగల కైమంగ్ కాయగూరలనీ మొక్కజొన్ననూ సంకరజాతి మొక్కజొన్ననూ ప్రచారం చేయడంద్వారా, విస్మయకరమైన ఫలితాలను సాధించడానికి వీలయింది. ఉదాహరణకు, పూర్ణియాలో 1964లో 600 టన్నుల రసాయనికపు చెరువులు మాత్రం వాడకం అయినాయి. అలాంటిది 1966-67లో 5,400 టన్నుల ఎరువులు వాడకం అయినాయి. ఈ రేపటు ఏప్రిల్ నుంచి ఆగస్టు 15వరకూ 5,418 టన్నుల వరకు వినియోగపడింది.

పంటలదిగుబడి విషయంలో, సాంద్ర వ్యవసాయ పథకంవల్ల ప్రత్యేకమయిన ఫలితాలు సంభవమైనాయి. ఈ ప్రాంతంలో సాధారణంగా నిరుడు దాదాపు 50,000 యకరాల్లోధాన్యం పండించారు, మామూలుగా యకరానికి 8మణుగుల ధాన్యం పండుతూంటేదల్లా నిరుటిసగటు దిగుబడి ఒకటన్నుకు పెరిగింది. రైతుంగు ధాన్యం దిగుబడి యకరానికి 2,000 కిలోలదాక పెల్చింది. ఒకానొక కమతంలో 5,078 కిలోల దిగుబడిని సాధించగలిగారు. సంకరజాతి మొక్కజొన్న రాలుబడి 1,865 కిలోలకు పెరిగింది. ఒకానొక కమతంలో నయితే 8,059 కిలోల పంటపండించి ఇక, మెక్సికోజాతి గోధుమ రాలుబడి ప్రతిభారిని ఆశ్చర్యకరితలను చేసింది. సాధారణంగా యకరానికి 200 కిలోల గోధుమ పండుతూంటేదల్లా, 1700 కిలోల పంటమసాధించారు. ఒకానొక కమతంలోనయితే దిగుబడి 3,188కిలోల వరకూ వెళ్ళింది.

పూర్ణియాలో వ్యవసాయరంగంలో సాధించిన ఈ ఘనవిజయాన్ని పురస్కరించుకుని సాంద్రవ్యవసాయవిధానానికి కైకర్షకులకూ కైఅసీ కొత్త నినాదం బయలుదేరింది.

భాషా సమస్య పరిష్కారానికి త్రిభాషా సూత్రమే మార్గం

కేంద్ర మాజీ మంత్రి సి. సుబ్రహ్మణ్యం అభిప్రాయం

మద్రాసు. నవంబర్ 24 (యు.పి ఎస్) నేడు ఉత్తర దక్షిణ భారతాలమధ్య అడ్డు గోడగా నిలచిన భాషా సమస్యను ఏదో ఒకవిధమైన సామరస్యమార్గంతో పరిష్కరించడం అవసరమని. రెండు వర్గాలు ఆవేశాలక లోనవటం పరిష్కార మార్గం కాజాలదని యు. పి. యస్. ప్రత్యేక విలేకరి ప్రత్యేకంగా జరిపిన ఇంటర్వ్యూలో మాజీకేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం వెల్లడించారు. కేంద్రంలో ద్విభాషావిధానాన్ని అమలు జరపటం అవసరమని తాము భావిస్తున్నామని ఆయన అన్నారు.

పరిపాలనా భాషగా హిందీ తమపై బలవంతంగా రుద్దబడుతుందని హిందీయేతర ప్రాంతాల వారి మనసుల్లో ఆవరించిన అనుమానాల్ని పారద్రోలటం తక్షణం జరగవలసిన కర్తవ్యమని. ఇందుకు అధికార భాషాబిల్లును హ్యాస్ చేయటం తగ్గు మార్గమని శ్రీ సుబ్రహ్మణ్యం సూచించారు.

"అది జరగనంతవరకు ఈ (హిందీ సమస్య) కొందరు పేర్కొన్నట్లు) విస్తృత రూపాన్ని పొందుతూనే వుంటుందని. అటువంటప్పుడు దాన్ని రాజకీయ ప్రచారానికి వినియోగించుకోవటంలో ఆశ్చర్యమేమీ లేదని, శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. దీనికి కేంద్రంలో ద్విభాషా విధానం రాష్ట్రాలలో త్రిభాషా విధానం అమలువరచుటయే తగు మార్గంగా తమకు తోచున్నదని హిందీ భాషా ప్రాంతాలకుగూడా ఈవిధానం అనువరణీయ మైనదని శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడించారు.

హిందీ సానంలో ప్రత్యేక 'తమిళ' భాషనుప్రవేశపెట్టటానికిగానుడి.ఎం.కె ప్రభుత్వం నిర్ణయించిందన్న విషయాన్ని యు.పి.యస్. వార్తాకర్త విలేఖరి ఆయనకు గుర్తు చేయగా. ఇది ఒక విధమైన ఉన్మాద ప్రదర్శన డి యం. కె. వారొక ప్రక్క, హిందీవారు మరో ప్రక్క తమ వాదమంటే తమ వాదమంటూ అనేశాల్ని పెంచుకుంటున్నారు. ఇందుకు ఏదో ఒక విధంగా సామరస్యాన్ని పాటించాలి. మూడోభాషకు నేర్పుకోటానికి వాకెటువంటిఅభ్యంతరం లేదు ముప్పుడు పండేవాళ్ళు తీర్చేశారి. అనంతరం వలుగురు నింపాదిగా కూర్చుని చర్చలు జరిపి. అందరికీ ఆమోదనీయమైన ఒక విధానాన్ని రూపొందించవచ్చు. హిందీయేతర ప్రాంతాల్లోనివారు మూడవ భాషను నేర్చుకోవలసివచ్చే హిందీభాషా ప్రాంతాల వారుగూడా తృతీయభాషగా ఒకదానిని నేర్చుకోవాలి. అందుకువారు సమ్మతించకపోతే అది వారికే నష్టం ఈ విధానం చివరకు జాతి అంతటికీ లాభాన్ని తీసుకూర్చగలదని నేను చెప్పగలను" అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

మద్రాసు ప్రభుత్వం కొత్తగాప్రవేశపెట్టిన "బియ్యం పది రూపాయి" స్కీమునుగూర్చి మాట్లాడుతూ. ఈ స్కీములు జయప్రదంగా నిర్వహించబడటమనేది రాష్ట్రప్రభుత్వం తన ఆర్థికవనరులను ఉత్తమమైన విధానంలో వినియోగించుటకై ఆధారపడివున్నదని. పరిమితమైన ఆర్థికవనరులను బియ్యం పథకానికి వ్యయపరచటం జరిగితే, అభివృద్ధి పథకాలకుగాను వినియోగించటానికి అంతగా మిగలదని శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడించారు.

"ఆర్థికవనరులను ఏయే కార్యక్రమాలకు వినియోగించటమనేది ప్రభుత్వానికి సంబంధించిన విషయం. ఆ బాధ్యత వారిదే. నేను అభివృద్ధి ప్రణాళికలకు అధిక ప్రాముఖ్యాన్నిస్తాను అందువలన కొత్తకొత్త ఉద్యోగాలను (అంటే నిరుద్యోగ సమస్య పరిష్కారానికి) అవకాశమేర్పడుతుంది తద్వారా ప్రజలుకరీదు చేసేశక్తి (వినిమయశక్తి) పెరుగుతుంది. ఈ వినిమయశక్తి హెచ్చించితే రూపాయి పడివియ్యం ఇచ్చినా ప్రజలకుఅందుబాటులోవుండదు అన్నారు శ్రీ సుబ్రహ్మణ్యం.

దక్షిణ మద్రాసు నియోజకవర్గం నుంచి పార్లమెంట్‌కు జరిగిన బైఎలెక్షన్ ఫలితాన్ని గూర్చి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ తాముపోలింగ్ రోజున మద్రాసులో లేనని అందువలన అంతగా చెప్పవలసినదిలేదని అయితే ఫలితాన్ని బట్టి ఓటర్లదృక్పథంలోమార్పుగా లేదని స్పష్టమవుతున్నదని. అయితే ఈఫలితాలు కొన్ని కొన్ని రాష్ట్రాల్లో ప్రతికూలంగా వున్నా కాంగ్రెస్ పూర్వకంటే క్రొత్తదైన విధానాన్ని అనుసరించడం అవసరమే అనుభవాన్ని కల్గించిందని ప్రజలతో మరింత సన్నిహితం కావటానికి కాంగ్రెస్ తనదైన ఒక ప్రత్యేక విధానాన్ని రూపొందించుకోవాలని శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడించారు.

ప్రజలకు మళ్ళీ కాంగ్రెస్ పై అభిమానం పెల్లుబికేట్లు చేయటం మేలా గనే ప్రశ్నకు సమాధానమిస్తూ, కాంగ్రెస్ అనుసరించే విధానాలపై అది ఆధారపడివుందని కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి ఎన్నిక జరిగిన తర్వాత ఈ విషయంగా తగు నిర్ణయాలు తీసుకోబడుతాయని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి ఎన్నిక పూర్తవగానే కాంగ్రెస్ వ్యవస్థను పునః శక్తివంతం చేసే కార్యక్రమం అధిక ప్రాముఖ్యాన్ని పొందుతుందని, ప్రజలతో వున్నహితత్వాన్ని పెంపొందించటానికిగాను, వివిధ రాష్ట్రాలలోని పరిశీలకులు నివేదికల ననుసరించి కార్యక్రమాన్ని రూపొందించటం జరుగుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడించారు

ద్రవిడకజగం నాయకుడు శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్ విధానాలనుగూర్చి అడిగిన ప్రశ్నకు శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిస్తూ, "శ్రీనాయకర్ రాజకీయంగా ఆలోచించరు. ఆయన వ్యక్తిగతంగా యోచనలు చేస్తారు. మద్రాసురాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో వున్నపుడు ఆయన తామరాజ్ ప్రభుత్వాన్ని సమర్థించవలసిందంటూ ప్రజలకు ఉపదేశించారు. నేడు డి. యమ్. కె. నాయకులుసమర్థిస్తూ ప్రవర్తిస్తున్నారు." అని అన్నారు.

పశ్చిమబెంగాల్ పరిస్థితినిగూర్చి శ్రీ సుబ్రహ్మణ్యం తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తూ, ఒక విధానాన్ని అనుసరించి పార్టీ నుండి పార్టీకిమారటాన్ని తాము ఆమోదిస్తామని. పశ్చిమ బెంగాల్ లో జరిగినదాన్ని తాము పార్టీ ఫిరాయింపని అనలేమని కేవలం ఒక వర్గం మరో వర్గంతో చేరిపోయిందని చెప్పవచ్చని యనే ఛెడ్ ఫ్రంట్ ప్రభుత్వాల్లో ఇది సాధారణంగా సహజంగా జరిగే విషయమే అని అన్నారు. విన్న అదర్శాలు గలవారు ఒక కూటమిగా ఏర్పడటమే అందుకు కారణమనిఆయన వివరించారు.

"మిశ్రమ ప్రభుత్వాలు విజయవంతమవ్వాలంటే అందరూ తమతమ పార్టీ విధానాలకు ప్రాముఖ్యమివ్వక ఒక లక్ష్యంతో పాగటం అవసరం. లేనిపక్షంలో పాలుగూ పాలుగు దిక్కులకు లాక్కుపోవటానికి ప్రయత్నించే పాలుగు గుర్రాలబండి అవుతుంది ప్రభుత్వం. అధికారం కోసం కూడిన మైత్రి ఎంతకాలమో నిలువదుమరి అన్నారు శ్రీ సుబ్రహ్మణ్యం.

ఫ్లోర్ మ్ క్రాసింగ్ చేయటం ప్రజాస్వామ్యానికి అపహాస్యకరమైనదని తాము భావిస్తున్నామన్నారాయన.

దేశోద్ధారక సంస్మరణ నిధికి విరాళాలకై ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబరు 24

దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు శతజయంతి సందర్భంగా శతజయంత్యుత్సవ సమితి అధ్యక్షుడుగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఒక ప్రకటనచేస్తూ పంతులుగారి పవిత్ర స్మృతిపట్ల శ్రద్ధాంజలిగా ప్రతి ఆంధ్రుడూ యథాశక్తి దేశోద్ధారక సంస్మరణ నిధికి విరాళాలు పంపాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్ర రాష్ట్రం ఆంధ్రులు పంతులుగారి కెంతైనా రుణపడి ఉన్నారని దేశభక్తుడుగా, పదార్థవాదుడుగా కళా సాహిత్యాల పోషకుడుగా ఆయన రాష్ట్రానికి కెనలేని సేవ చేశారని ఆయన విగ్రహాన్ని విజయవాడలో కొలువుతీర్చడానికి. విశ్వవిద్యాలయాలలో ఆయన పేర బహుమతులు ఏర్పరచడానికి లక్ష రూపాయల నిధి ప్రోగు చేయ నిశ్చయించామని ముఖ్యమంత్రి తెలియజేశారు. శతజయంత్యుత్సవసమితి కన్వీనర్లైన జనసంబంధిశాఖ డైరెక్టరు పేర విరాళాలు పంపవలసిందిగా ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

అమరవీరుడు అచ్యుతరాయలకు తిమ్మారెడ్డి జోహార్లు

(ఆంధ్రభూమి విశేషం)

గుంటూరు, నవంబర్ 24

స్వాతంత్ర్య పరిరక్షణకై యుద్ధంలో మరణించటం అందరికీ లభ్యమయ్యేది గాదనీ అచ్యుతరాయలు కైదాబాదులో పోరాడి దేశకీర్తి ప్రతిష్ఠలకు కారణమైన వీరపరిణామేనని, అలాంటి పుత్రులను గన్న శ్రీతులాల దుల జాగేశ్వరరావు దంపతులు ధన్యజీవులనీ ఆహారశాఖ మంత్రి శ్రీ వి. తిమ్మారెడ్డి అన్నారు.

చైనా యుద్ధంలో పోరాడి అమరులు గోల్పోయిన శ్రీ జాగేశ్వరరావు గారి పుత్రుడు స్వర్గీయ అచ్యుతరాయలు జ్ఞాపకార్థం అచ్యుతనిధి అనే పేరుతో ఒక ఉద్యానవనానికి ప్రారంభోత్సవం కావిస్తూ మంత్రి పై విధంగా అన్నారు. "ఆంధ్రజ్యోతి" సహాయ సంపాదకులు శ్రీ తుర్లపాటి కుటుంబరావు పరాధ్యక్షత వహిస్తూ అచ్యుతరాయలు జ్ఞాపకార్థంగా మంగళగిరిలో ఒక కాంస్య విగ్రహాన్ని కొలువుతీర్చనున్నారని, ఆయన స్మృత్యర్థం ఖరీదైన పనులు యుపకరం కారని స్వాతంత్ర్య పరిరక్షణకై కంకణం కారులు చేయగలవని అన్నారు.

దేశానికి బలి అయిపోయిన వారి జీవిత చరిత్రలను వ్రాయించి, పాఠ్యగ్రంథాలుగా వానిని పెట్టాలనీ, కాని పాఠులలో శౌర్య, స్థైర్య స్థైర్యాలు క్రమశిక్షణ ఆత్మ విశ్వాసం, అన్నింటిని మించి దేశభక్తి, ఇత్యాదులను గల్గించే రచనలు, వానిని పెంపొందించే కార్యక్రమాలు ఈనాడు చాలా అవసరమనీ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

కాషాయ వస్త్రులు శ్రీ అవుకు రామిరెడ్డి అచ్యుతరాయలకు అశ్రుకాంజలి సమర్పించారు.

అనంతరం అచ్యుతరాయలు తండ్రి, కాషాయ వస్త్రులుఅయిన శ్రీతులాలందుల జాగేశ్వరరావు అచ్యుతరాయల జ్ఞాపకార్థం స్థాపితమయిన ప్రాథమిక పాఠశాల త్వరలోనే ఉన్నతమైన స్థాయి వరకుకొనసాగవలసిన్నదన్నారు.

మంగళగిరి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఎ. వెంకటామిరెడ్డి ప్రసంగిస్తూ అచ్యుతరాయల జ్ఞాపకార్థంగా పశ్చాత్కార్యాలను చేయడంలో తమ సహకారం పూర్తిగా ఉంటుందని అన్నారు.

అనంతరం రవికుమారి అచ్యుతరాయల స్మృత్యర్థం ప్రకాయలిడిన పద్యాలను గానం చేశారు,

వందన సమర్పణతో సభ ముగిసింది.

శ్రీరంగ దేవాలయం పునరుద్ధరణ నిధికి విరాళాలకై విజ్ఞప్తి

మచిలీపట్నం నవంబర్ 24 (పి. టి. ఐ)

శ్రీరంగంలోని శ్రీరంగనాథస్వామి వారి ఆలయం తిరుప్పణికమిటీ పత్యుడు శ్రీ ఎస్. పి. ఎస్. ఆచార్య స్థానిక యతిరాజ సేవా మహిళా మండలిలో పర్యాటిన సమావేశంలో మాట్లాడుతూ అత్యంత ప్రాచీనమైన దేవాలయాలలో శ్రీరంగం దేవాలయం ఒకటనీ. ఈ ఆలయ పునరుద్ధరణకు విరాళాలిచ్చి తోడ్పడవలసిందని విజ్ఞప్తి చేశారు.

శ్రీరంగ దేవాలయ పునరుద్ధరణకు విరాళాల సేకరణకై సేవా మండలి, శ్రీ విశిష్టాద్వైత సిద్ధాంత ప్రచార సంఘము సంయుక్త ఆధ్వర్యాన విరాళాల సేకరణ కమిటీని ఏర్పాటు చేయవలసిందిని ఆయన సూచించారు.

కేంద్ర ప్రభుత్వం శ్రీరంగ దేవాలయం పునరుద్ధరణ నిధికి ఇచ్చే విరాళాలకు 1961 వ సంవత్సరపు ఆదాయం పన్ను చట్టంలోని 88(6) సెక్షన్ క్రింద ఆదాయం పన్ను మినహాయించింది.

మేడ్చల్ తహశీలులో స్పృహతప్పిన పట్వారీ గాంధీఆస్పత్రిలో మృతి

హైదరాబాద్, నవంబర్ 24

హైదరాబాద్ జిల్లా, మేడ్చల్ తాలూకాలోని ఐజ్మీపురం పట్వారీ శ్రీ మల్లయ్య అధికారుల ఒత్తిడి కారణంగా గతవారం రోజులుగా తహశీల్ ఆఫీసులోనే ఉండి అదనపు శిస్తు శెక్కులు రికార్డులు తయారు చేస్తూ ఇబ్బందిపడి తహశీల్దారు పంపిన జీపులో గాంధీ ఆస్పత్రికి చేరుకున్న తర్వాత కోలుకోలేక మరణించారు. శ్రీ లక్ష్మయ్య తహశీలు ఆఫీసులో నవంబర్ 21 వ రాత్రి 8 గంటలకు బాంతిచేసుకున్నారు. వెంటనే స్పృహతప్పిందని తహశీల్దారుకు తెలియగా ఆయన తనజీపులో ఒక క్లర్కును వెంటఇచ్చి పిందరాబాదుకు పంపించారు కానిమరువటలోనే నవంబరు22వ తారీఖు అయినట్లు జాపారు.

హైదరాబాద్ జిల్లా పత్రికా విలేకర్ల సంఘ పరిధాన కార్యదర్శి శ్రీ కె. వరప్రసాదరావు ఒక ప్రకటనచేస్తూ పట్వారీలపై తహశీల్దార్లు జులుము తీవ్రంగా గర్హించారు. కొమ్మా అధికారులు పట్వారీలను కేవలం పశు ప్రాయులుగా భావించి పరైన అన్న పానీయాలు అందుబాటులో లేకున్నా రోజంతా తరబడిగా ఒక్కచోట కూర్చుండబెట్టి పాకిరి చేయిస్తున్నారని, అదనపు శిస్తు శెక్కులకు తన ప్రాణాన్ని బలిఇచ్చిన పట్వారీ శ్రీ లక్ష్మయ్య కుటుంబానికి తక్షణం పష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. కలెక్టరుగు కలుగుకొని ఈ సందర్భంలో మెమొరాండమునుకూడా సమర్పించారు.

ఉత్తరాలు

నిత్యావసర వస్తువుల ధరల అదుపుదల

అయ్యా,

ఆదిలాబాద్ జిల్లా భైంసా పూర్ తాలుకాలోని దస్తూరాబాద్ గ్రామములో దుకాణాలలో నిత్యజీవితావసర వస్తువులు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దుకాణదారులకు పట్టుకోవటమేగాక మరియు సాధారణజనాభముపోగా పెద్ద గ్రామములోగల ధరలకన్న రూపాయి రూపాయి. యాభై పైసలు అధిక ధరకు అమ్ముచున్నారు. పెద్ద గ్రామములో పనికి లైట్ పట్టు యాభై యారు. అర వయి పైసలకు లభించుతుంది. కాని ఈ గ్రామములో డెబ్బై అయిదు పైసలు ఇట్లే అన్ని వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. మీ పట్టణాలలో ధరలకు ఈ గ్రామములో ధరలకు ఎంత వ్యత్యాసమున్నదో అధికారులు గమనించాలి. పెద్ద గ్రామములో వస్తువుల ధరలు పెరిగితే ఈ గ్రామములో దుకాణదారులు వెంటనే వస్తువులధరలు పెంచుతారు. కాని పెద్దగ్రామములో ధరలు తక్కువయినచో ఈ దుకాణదారులు మాత్రము వస్తువుల ధరలు తగ్గించకుండ అధికధరలపైనే అమ్ముతున్నారు. దీనివలన పేదప్రజలు నష్టపడవలసి వస్తున్నది. ప్రజలు పెద్దగ్రామములోకి వెళ్ళివస్తువులు తెచ్చుకొనుట లేదు. ఈ గ్రామములో ఇంత అధిక ధరలు పెట్టి కొనుక్కోనుటలేదు. అసలే అధిక ధరలని మొరపెట్టుకుంటూంటే వీరుఅధిక ధరలను అత్యధికముగా పెంచి దోపిడికి పూనుకున్నారు. ఈ గ్రామములో దుకాణదారులు దుకాణాలలో వస్తువుల ధరల జాబితా ప

చర్చలకై పంజాబ్ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ పయనం

చండిగఢ్, నవంబర్ 24 (పి.టి.ఐ)

చండీగఢ్‌లో శాంతి పరిరక్షణపై కాంగ్రెస్ కేంద్ర నాయకులతో చర్చలు జరపడానికి గాను రాష్ట్ర కాంగ్రెస్‌కు చెందిన ముఖ్య నాయకులు ఢిల్లీకి పోతున్నారు.

రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ జ్ఞానిసింగ్ రారేవాలా నిన్న ఉదయం అమృతసర్‌కు బయలుదేరారు. ఆయన అక్కడ మండి విమానంలో ఢిల్లీకి పోతారు. పంజాబ్ పి.సి.సి అధ్యక్షుడు శ్రీ లాయిల్ సింగ్ ఢిల్లీలో ఆయనతో కలుస్తారు.

గుర్నామ్ సింగు మంత్రివర్గం రాజీనామా సమర్పించవలసిన పరిస్థితులు రాష్ట్రంలో ఉత్పన్నమైన రాజకీయ పరిస్థితిపై కాంగ్రెస్ కేంద్ర నాయకులతో టెలిఫోన్‌లో గతరాత్రి సంభాషణలు జరిపినట్టు శ్రీ లాయిల్ సింగ్ చెప్పారు. టెలిఫోన్ సంభాషణలో చర్చించవలసిన విషయాలపై చర్చలు జరపడానికి తాను ఢిల్లీ పోతున్నానని అన్నారు.

ఐక్యసంఘటన నుండి మరో మాజీమంత్రి రాజీనామా

గుర్నామ్ సింగ్ మంత్రివర్గంలో డిప్యూటీ మంత్రిగా ఉన్న శ్రీ సజ్జన్ సింగ్ దత్వా ఐక్యసంఘటన నుండి రాజీనామాచేసి కొత్తగా ఏర్పడిన జనతాపార్టీలో చేరారని ఆ పార్టీ నాయకుడు శ్రీ లక్ష్మణసింగ్ గిల్ నిన్న ఇక్కడ విలేకరులతో చెప్పారు.

రోటరీ క్లబ్ వక్తృత్వపు పోటీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 24

హైదరాబాద్ రోటరీ క్లబ్ నిర్వహించిన వక్తృత్వపు పోటీలలో నగరంలోని వివిధ కళాశాలలకు చెందిన 19 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రోటేరియన్ శ్రీ టోకర్సీలాల్ కావడియా అధ్యక్షత వహించారు.

"దేశభక్తిలో ప్రాంతీయ భాషద్వారా యూనివర్సిటీ విద్యాబోధన జరగాలి" అనే అంశంపై ఈ పోటీజరిగింది.

ఈ పోటీలకు రోటేరియన్ ఫాన్ వాలేకర్ నిర్వాహకుడుగా పనిచేశారు.

గుంటూరు మెట్టతాలూకాలలో క్షామపరిస్థితి, డెల్టాప్రాంతాలకు పెక్కు మంది వలస

గుంటూరు, నవంబర్ 24 (పి.టి.ఐ)

గుంటూరు జిల్లాలో పొగాకుపండే మెట్టతాలూకాలలో కరువుపరిస్థితులు తలెత్తాయి. కొన్ని ప్రాంతాలలో మంచి నీటికొరత ఏర్పడినట్టు నిన్న ఇక్కడికి వార్తలు అందాయి.

పెక్కుమంది పురుషులు స్త్రీలు, పిల్లలు ఉపాధికోసం డెల్టా ప్రాంతాలకు వలస పోతున్నారు.

ఈ సందర్భంలో జిల్లాకలెక్టర్ పంపిన నివేదికను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూబోర్డు సభ్యుని వెంటనే జిల్లాలోని కరువుప్రాంతాలలో పర్యటించి నివేదికను అందచేయవలసిందని కోరింది.

రెవెన్యూబోర్డు సభ్యుడు శ్రీ విఠల్ రావు మెట్టతాలూకాలలోని పరిస్థితిని గమనించడానికై అక్కడకి వెళ్లారు.

కర్నూలు జిల్లాలో కరువు ప్రాంతాలు

నిన్న కర్నూలులో జరిగిన జిల్లాపరిషత్తు సమావేశంలో కర్నూల్ కలెక్టర్ ప్రసంగిస్తూ జిల్లాలోని నందికొట్కూరు, ఎర్రగొండపాలెం సమితి ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించవలసిందని ప్రభుత్వానికి సిఫార్సు చేశామన్నారు.

కర్నూలుజిల్లాలో ఈ ఏడాది పేరు పెరగ పంట మామూలుకన్నా తక్కువగా పండిందని కొన్ని ప్రాంతాలలో పంట పూర్తిగా దెబ్బతిని పోయిందని ఆయన తెలిపారు.

జిల్లా అధికారులు కరువు బాధితుల సహాయార్థం తక్షణ దీర్ఘకాలిక చర్యలు గైకొనడంలో నిమగ్నులై ఉన్నారు.

ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ ఏర్పాట్లు

హైదరాబాద్ నవంబర్ 24

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యనిర్వహణ సమితి సమావేశము 19వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాదు లోని ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారకనిధి కార్యాలయంలో జరిగినది. సమావేశములకు కోదాటి నారాయణరావు అధ్యక్షత వహించి, 52వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభను 1967 డిసెంబరు 23, 24, 25 తేదీలలో జరుపుటకును మహాసభ అధ్యక్షులుగా శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్‌ను ప్రారంభకులుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిని ప్రదర్శనావిష్కరణమునకు విద్యామంత్రిని అహ్వానించుటకు నిర్ణయించడమైనది.

వివిధశాఖాసమావేశములకు అధ్యక్ష కార్యదర్శులను దిగువవిధముగా ఎన్నుకొనడమైనది. ప్రచారశాఖాధ్యక్షులు శ్రీ కె. వి. వేమారెడ్డి, కార్యదర్శి శ్రీ వేములపల్లి చంద్రశేఖరరావు, వయోజన విద్యా శాఖాధ్యక్షులు శ్రీ కారెంపూడి నాగేంద్రుడు కార్యదర్శి: శ్రీ పొన్నాల పాండురంగారావు. నిర్వహణ శాఖాధ్యక్షులు శ్రీ టి. గోపాల కృష్ణారావు. కార్యదర్శి శ్రీ వెలగా వెంకటప్పయ్య.

ఆయా శాఖాసమావేశాలలో చర్చించదగిన విషయాలను ఆయాశాఖల అధ్యక్ష, కార్యదర్శులతో సంప్రదించి నిర్ణయించుటకు సంఘ కార్యదర్శికి అధికార మీయబడినది. మహాసభలో సందేశము లిచ్చుటకు కేంద్ర మంత్రులు డాక్టర్ యం. చెన్నారెడ్డి శ్రీ రఘువీరారెడ్డి గ్రంథాలయశాస్త్రవేత్తలు శ్రీయుతులు డి. బి. కృష్ణారావు, టి. గంగధరరావు, బి. యస్. కేశవను ఆహ్వానించుటకు నిర్ణయించడమైనది.

జిల్లా శాఖల నియమావళిని పాటించి నిర్వహింపబడు శాఖా సంఘములను మాత్రమే గుర్తించుటకు నిర్ణయిస్తూను సంఘ సభ్యత్వము చెల్లించనివారు పదవులలోనున్న శాఖల కమిటీలు చెల్లనేరవని స్పష్టీకరించుటకు కార్యదర్శినికోరుచును తీర్మానించడమైనది.

పరాభవ (1966-67) సం॥ నివేదికను త్వరలో విడుదల చేయుటకు నిర్ణయించడమైనది. సంఘ నియమావళిలో చేయవలసిన మార్పులను సూచించుటకు కార్యదర్శిని కోరడమైనది. విజయవాడలోని సంఘ కార్యాలయంలో ఇరువురు కార్యకర్తలను నియమించుకొనుటకు కార్యదర్శికి అధికార మీయబడినది.

మంగళగిరిలో సహకార బియ్యంమిల్లు ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు, నవంబర్ 24

వ్యవసాయానికి సంబంధించి ఆచరణయోగ్యమైన పథకాలులేవు రైతులు గాకుండా ఇతరులు రైతులకోసం పథకాలు తయారుచేస్తున్నారు. దీనితో అవారగొంత, కరువుకాటకాలు వ్యవసాయ సమస్యలు ఇలాంటివనేకం ఉత్పన్నమయి జీవియ జీవితాన్ని ముఖ్యంగా గ్రామీణజీవితాన్ని సంక్షుభితపరుస్తున్నవి. ఈ వ్యవసాయరంగానికి సంబంధించిన సమస్య నివ్వంగా, శాస్త్రీయంగా పరిష్కారమైనవాడే దేశానికి సముజ్వల భవిష్యత్తు ఏర్పడటానికి స్థిరమైన పునాదివేయడం అరుగుతుంది అని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి వడ్లపూడి సభలో వెల్లడించారు.

అనంతరం ఆయన మల్లెంపూడి గ్రామం వెళ్లారు. అనంతరం రైతులు తమ సమస్యలను ప్రాంతీయమైన నీటి వనరుల ఇబ్బందులను గూర్చి, మంత్రికి తెలియజేశారు.

వ్యవసాయానికి వాడే పంపుసెట్లు గల వారందరుగలిసి, ఒక సంఘంగా ఏర్పడితేతప్ప అనుక్షణ మెదురొంటున్న సమస్యల పరిష్కారానికి అవకాశం గల్గదని మంత్రి అన్నారు. రైతులందరు గూడ ఒక సంఘంగా ఏర్పడిన వాడే రైతులు తమ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించుకొనగలరని, శ్రీ తిమ్మారెడ్డి తెలిపారు.

అనంతరం సాయంకాలం మంగళగిరిలో సహకార రైతుమిల్లును ప్రారంభించారు శ్రీ అన్నె సంతానయ్య డైరెక్టర్ల పక్షాన స్వాగతం చెప్పారు

గుజరాత్ మంత్రివర్గ విస్తరణకు యోచన

బరోడా, నవంబర్ 24 (యు.పి.యస్.)

గుజరాత్ మంత్రివర్గంలో శాఖల మార్పులు జరుగనున్నవి. అదనంగా మరి కొందరు ఉపమంత్రులను నియమించడం కూడా జరుగుతుందని కాంగ్రెస్ అధికార వర్గాలు వెల్లడించాయి.

ప్రసిద్ధ గుజరాత్ రచయిత శ్రీ కనూభాయ్ దేశాయ్ (యం. యల్. ఏ. భావనగర్)ను మంత్రివర్గంలో చేర్చుకొనే యోచనఉన్నదని. బహుశా ఆయన వ్యవసాయశాఖను అప్పగించడం జరుగవచ్చునని ఆ వర్గాలు తెలుపుతున్నాయి.

శ్రీమద్ రాజచంద్ర శతజయంతి

రాజకోట, నవంబర్ 24 (యు.పి.యస్)

ఇచ్చటకు 60 మైళ్ళదూరంలోవున్న వావానియా గ్రామంలో శ్రీమద్ రాజచంద్ర శతజయంత్యుత్సవ వైభవంగా జరుపబడింది. శ్రీ రాజచంద్ర హిందూ మతవాది. ఒకప్పుడు గాంధీజీ ఆయన్ను గురువుగా గైకొనటానికి నిర్ణయించారు. తనకు హిందూ మతంలో విశ్వాసం ప్రబలటానికి శ్రీ రాజచంద్ర ప్రముఖపాత్ర వహించారని గాంధీజీ తమ గ్రంథాల్లో ఒకచోట పేర్కొన్నారు.

శ్రీమద్ రాజచంద్ర శతజయంత్యుత్సవానికి సుమారు 10 వేలకు పైగా ఆయన అనుచరులు భక్తులు, అభిమానులు సమావేశమయ్యారు.

జనరల్ మానెక్‌షా కలకత్తా పోలీస్ కార్యాలయ సందర్శన

కలకత్తా, నవంబర్ 24 (యు.ఎన్.ఐ.)

తూర్పుమండల సైనిక విభాగం ప్రధానాధికారి లెఫ్టినెంట్ జనరల్ మానెక్‌షా నిన్న కలకత్తా పోలీస్ ప్రధాన కార్యాలయం కంట్రోలు రూమ్‌కు వచ్చారు.

లెఫ్టినెంట్ జనరల్ మానెక్‌షా రాకకు ప్రత్యేక ప్రాధాన్యం లేదని, పూరికే చూసిపోదామని ఆయన వచ్చారని పోలీస్ కమిషనర్ శ్రీ పి. కె. సేన్ పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి దృష్ట్యా సన్నద్ధంగా ఉంచబడిన సైన్యాలకలకత్తా పోలీస్ ప్రధానకార్యాలయ అవరణలో శిబిరాన్ని ఏర్పాటు చేసుకున్నది.

కేంద్రప్రభుత్వోద్యోగాలలో దక్షిణ రాష్ట్రాల ప్రజలకు జనాభాప్రాతిపదికపై కోటాలు

హిందీని అధికారభాషచేస్తే గైకొనవలసిన చర్యలపై ఉత్తరాదిపార్లమెంటుసభ్యుల ప్రకటన

న్యూఢిల్లీ నవంబర్ 24 (పి. టి. ఐ.)

పరిపాలనా వ్యవహారాలలో ప్రాంతీయ భాషలను ఉపయోగించాలన్న కోరికతో ఏదో ఒక ప్రాంతం ప్రయోజనాలను రక్షించుకోవడానికి ఉద్దేశించినది కాదని, యావద్దేశ శ్రేయస్సు దృష్టితోనే ఈ విధంగా కోరుతున్నామనీ హిందీ భాషా రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ్యులు సంయుక్తంగా ప్రకటించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగాలకు సంబంధించిన పరీక్షలను ఇంగ్లీషుకు బదులుగా హిందీలో నిర్వహిస్తే దక్షిణ రాష్ట్రాల ప్రజలకు నష్టం కలుగుతుందనుకోవడం పొరపాటని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

దక్షిణ రాష్ట్రాలలోని చురుకైన బాలురు ఇంగ్లీషులో ప్రావీణ్యం గడించుకొంటున్నప్పుడు, హిందీలో ప్రవీణులు కావడం వారికి మరింత సులువు. ఇంకా ఏ రాష్ట్రానికైనా అసమానాలుఉంటే, ప్రతి రాష్ట్రానికి కనీస పరిమితికి తగ్గకుండా ఉద్యోగాలు లభించడానికి వీలుగా, జనాభా ప్రాతిపదికపై ఉద్యోగాలు కేటాయించవచ్చుననీ, ఇదిగాక, ఆ రాష్ట్రాల ప్రజలు హిందీ భాషలో నిర్వహించే పోటీ పరీక్షలలో మంచి మార్కులలో ఉత్తీర్ణులైతే, వారు తెచ్చుకొన్న మార్కులు ఆధారంగా వారికి కేటాయించిన కోటాను మించి ఉద్యోగాలు పొందవచ్చునని ఈ ప్రకటన పేర్కొన్నది.

హిందీని అనుసంధాన భాష చేసిన పక్షంలో దేశంలోని కొన్ని రాష్ట్రాల ప్రజలకు నష్టం కలుగుతుందన్న ప్రచారానికి ఆస్కారం లేకుండా చేయడానికి ఈ ఏర్పాటు అవసరమని ఈ పార్లమెంటు సభ్యులు చెప్పారు,

ఈ ప్రకటనపై శ్రీయుతులు రఘువీర్ సింగ్ శాస్త్రి, ప్రకాశ్‌వీర్ శాస్త్రి, శివకుమార్ శాస్త్రి, ఓమ్ ప్రకాశ్ త్యాగి, మోహన్ ప్రసాద్, ఎస్. భదౌరియా, హెచ్. సి. కచవాయి, శ్రీమతి సరళా భదౌరియా సంతకాలు చేశారు.

ఆకాశవాణి

ఆదివారం 26-11-1967

హైదరాబాద్-ఎ

468.4 మి (746 కిలోసై)
39.42 మి (8255 కిలోసై)
ఉ॥ 6.00 నుండి 7-45 వరకు
42.02 మి (7140 కిలోసై)
ఉ॥ 8-00 నుండి 9-30 వరకు
30.86 మి 9720 కిలోసై
మ॥ 12-00 నుండి సా॥ 4-00 వరకు)
62.50 మి (4800 కిలోసై)
సా॥ 5-30 నుండి రా॥ 10-10 వరకు

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళ ధ్వని, కార్యక్రమ వివరణ 6-10 భక్తి రంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 వాద్య గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శకలం (విజయవాడనుండి కిలె) 7-30 అమరవాణి విజయవాడ నుండి కిలె 7-45 మంగళవంగీత్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 జయలక్ష్మి సంతానం: గాత్రం 9-30 వాతావరణ ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి కిలె) 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన 2-15 బాలవినోదం పిల్లల కార్యక్రమము నాటిక 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 సానిక ప్రకటనలు 5-35 విజయవాడ వలె 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) 6-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 వెలుగుబాట 7-30 సమస్యాపూరణం 7-45 శాంతిసాధన-కర్మాగారాలలో 7-55 విరామ సంగీతం 8-10 విరామ సంగీతం 8-15 తమాసపుపాట ఆర్. హనుమంతరావు 8-20 చిత్రసీమ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి కిలె 9-45 విజయవాడ వలె 10-00 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

కడప

333.3 మి (900 కిలోసై)
సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు

విశాఖపట్నం

322.6 మి (930 కిలోసై)
సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు

హైదరాబాద్-బి

283 మి (1060 కిలోసై)

మ॥ 3-00 చిత్రపరీక్షలు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సుగంధసంగీత్ 2-30 అచ్చోంకేలియే 3-00 ప్రసారసమాప్తి.

రాత్రి 8-00 వర్గం 8-10 వి. ఆర్. అత్వాలే. ఖయాల్ 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-00 జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మి (840 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారవిశేషాలు 6-10 భక్తి రంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 లఘుధారలు 6.55 విరామ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-10 సంగీత శకలం (సీనియర్లకు) 7-30 అమరవాణి 7-45 హిందీపాఠము 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-31 పద్మశ్రీలు 9-15 ప్రసార సమాప్తి. 10-30 కార్మికుల కార్యక్రమము.

12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి కిలె) 1-00 1-00 రంగవల్లి (హైదరాబాద్ నుండి కిలె) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

రా॥ 8-00 నల్లనివాడు నాటిక 4 00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 సానిక ప్రకటనలు 5-35 గ్రామీణ కార్యక్రమ 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వాద్యబృందము 6-25 ప్రకటింపబడును 6-30 పంటసీమలు 7-00 తెలుగులో వార్తలు 7-15 ఆర్థికాభివృద్ధికి ఎగుమతులు 7-30 సరసవినోదిని సమస్యాపూరణం 7-45 మన సంస్కృతి స్రవంతి 7-50 చిత్రతరంగిణి పిల్మ్ సంగీతం 8-15 మధువన్ హిందీలో. కార్యక్రమము 8-30 అయ్యగారి సోమేశ్వరరావు వీణ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి కిలె 9-45 చల్లా కృష్ణమూర్తి శాస్త్రి గాత్రం 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన ప్రసార సమాప్తి.

అద్దెకు

హైదరాబాద్ కొత్తపల్లిలో కోఆపరేటివ్ హౌసింగ్ కాలనీ ఆఫీసు కెదుట మాడర్నుగా నిర్మించిన అందమైన రెండంతస్తుల బంగ్లా నెం. 2-2-1187/6/ఏ అద్దెకు యివ్వబడును. సంప్రదించండి దిరాయల్ ఆక్సనీర్స్, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్ బ్యాంక్ వీధి. హైదరాబాద్ ఫోన్: 41644

(A.A.)

గొప్పవేలం అమ్మకం

పీకాపల్ మండి మార్పురై ల్యాప్టేషన్ సమీపాన (మృత్యుంజయనివాస్) అన్ని సౌకర్యాలతోగల అందమైన బిల్డింగ్ స్వాధీనంలో 26-11-67 మధ్యాహ్నం 3-00 గంటలకు వేలం వేయబడును.

నడవకోశం

సంప్రదించండి ఉ॥7-00నుండి 10-00 సాయంత్రం 5-00నుండి 8-00గంటలు: కాజాసు లాని అక్షనీర్స్, సౌత్ ముర్గిస్ : హైదరాబాద్ ఫోన్. 43818

ఆయుర్వేదీయ "అర్థశాలా" అనుభవ ఔషధములు

యుటోన్ — స్త్రీల ఆరోగ్యాన్ని పరిరక్షించే అమూల్యమైనటానిక్

లోహాన్ — రక్తాల్పవృద్ధిని వృద్ధిగా కలగంచును

చ్యవనప్రాశ — కారక శక్తిని సంపాదించి నిత్య యౌవనులగా ఉంచును

శ్వాసానిల్ — ఉబ్బస బాధనుండి ఉపశమనము నిచ్చును

గంధర్వహరితకి — మంచిబలమును కాంక్షించే సౌమ్య విరేచనకారి

ఆయుర్వేదీయ అర్థశాలా లిమిటెడ్ (రిజిస్టర్డ్) కాచిగూడ స్టేషన్ రోడ్, హైదరాబాద్-27 ఫోన్ 46891

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీశాఖాధికారి కార్యాలయం

మంచిర్యాల

వేలము-ప్రకటన

[illegible] యావన్మందికి ముచేయునది ఏమనగా మంచిర్యాల డివిజన్ 1968 సంవత్సరము కలప మరియు వంట చెఱకు కోపులు అటవీశాఖాధికారి మంచిర్యాల లేక వారిచే అనుమతి పొందబడిన మరియే అధికారిచే గాని 11-12-67 మరియు 12-12-67 ఉదయం 11-00 గంటలకు మంచిర్యాల అటవీశాఖాధికారి కార్యాలయము యొక్క వేలము హాలులో బహిరంగ వేలము వేయబడును.

వేలము వేయబడు కలప వంటచెఱకు కోపులకు సంబంధించిన వివరములు మరియు ఇతరనిబంధనలు అటవీశాఖాధికారి కార్యాలయము మంచిర్యాల మండిగాని లేక వాటికి సంబంధించిన రేంజి ఆఫీసులమండిగాని స్వయంగాగాని పోస్టుద్వారా గాని. అట్టికార్యాలయములు పనిచేయు దినములలో తెలిసికొనవచ్చును.

డివిజనల్ అటవీశాఖాధికారి

మంచిర్యాల డివిజన్.

హైదరాబాద్ పిలుపు

గుండె జబ్బులు — పిచ్చి
వరముల బలహీనత — హిస్టీరియా
అతిర్ణము — అతి మూత్రము
రక్త దోషము — లుకోడెర్మ
భగందరము — ఉబ్బసం
మూలశంక — సినస్

మరియు ఇతర అనేక విధములైన వ్యాధులకు.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ వైద్యవాచస్పతిని సంప్రదించండి! హైదరాబాద్: డిశంబర్ 1.2 తేదీలు ఉ: 7-30 నుండి 1-00 గంటలు సాయంత్రం: 4-00నుండి 7-00 గంటలు షాజ్ మహల్ హోటల్. కింగ్ కోఠీరోడ్ ఫోన్: 35591.

సమయం మించకుండ టకు విమానంలో ప్రయాణం చేయుదురు.

పైన తెల్పిన కార్యక్రమాన్ని గమనించి అమోఘ వంతమైన వైద్య సలహా పొందండి.

కల్ప ఫార్మసి

నవరత్న చౌక్. కపుర్తలారోడ్, జలంధర్ సిటి (పంజాబ్)

పశ్చిమ జర్మనీ చాన్సలర్ కిసింగర్ గత 20వ తేదీన ఢిల్లీకి వచ్చినప్పుడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం చెప్పిన దృశ్యం

మాజీ సంస్థానాధీశులతో మరోసారి చవాన్ చర్చలు

భరణాల రద్దు విషయం మాట్లాడదలచినట్లు రాజ్యసభలో వివరణ

న్యూఢిల్లీ. నవంబర్ 24 (పి. టి. ఐ)

భరణాలు రద్దు చేయాలని ఎ.ఐ.సి.సి. చేసిన తీర్మానం దృష్ట్యా కాబోయే మాజీ సంస్థానాధీశుల ప్రతినిధులను రెండవసారి కలుసుకొని మాట్లాడగలనని దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో చెప్పారు. ఎందుకు కలుసుకొంటున్నారని సభ్యులు పదేపదే ప్రశ్నించగా కాంగ్రెస్ తీర్మానాన్ని అమలుపరచే విషయంలో చర్చలు జరుపడానికని శ్రీ చవాన్ సమాధానం చెప్పారు. మొదటి సమావేశంలో కాబోయే మాజీ సంస్థానాధీశులతో ఆదరణీయమైన ప్రతిపాదనలు పేటిపై జాచర్చించలేదని ఆయన అన్నారు.

రాజ్యాంగాన్ని సవరించకుండా భరణాలను రద్దు చేయడానికి ప్రభుత్వానికి అధికారం ఉందా లేదా అనే విషయంపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరదలచుకోలేదని ఆయన శ్రీ ఎ.డి. మణి ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

భరణాలను ప్రభుత్వ రాబడిగల హోదా కింద పరిగణించే యోచన లేదని కూడా శ్రీ చవాన్ అన్నారు.

భరణాల సమస్యపై నిర్ణయం చేయడానికి గడువు పెట్టే ప్రసక్తి లేదని ఆయన అన్నారు. మాజీ సంస్థానాధీశులను ద్రోహులనడం సముచితంకాదని, వారుకూడా దేశభక్తులని శ్రీ చవాన్ పార్టీ ప్రాంగణాలమధ్య అన్నారు.

మొదట ఖండితంగా ప్రకటించిన దేశీయాంగ శాఖ మంత్రి ఇప్పుడు సంస్థానాధీశులంటే వెనుకు చూపుతున్నారేమిటని శ్రీ భూపేష్ గుప్తా ప్రశ్నించగా తన వ్యక్తిగత అభిప్రాయాలకు ప్రభుత్వ నిర్ణయాలకు లేక పార్టీ అభిప్రాయాలకు మర్షణ వచ్చినప్పుడు పార్టీ లేక ప్రభుత్వ అభిప్రాయాన్నే పాటించగలనని శ్రీ చవాన్ అన్నారు.

భువనగిరి కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ నెం. 6298

ప్రకటన

ది 25-11-67

ఈ సంఘము యొక్క నియమావళిలోని "6" సూత్రము సవరణచే వాటా ధనము వాటా 1కి రు 10/-కు బదులు రు 25/- నిర్ణయమైనది. అందుచే ప్రతి సభ్యునకి వ్యక్తిగతంగా పోస్టు కార్డు ద్వారా తమ భేదము వాటా విలువ 30-11-67 సాయంత్రము 5 గంటల వరకు సంఘములో జమ చేయవలయునని తెలుపబడినది. ఒకవేళ ఏ సభ్యునికి కాని కార్డు అందని యెడల ఈ ప్రకటన. నోటీసుగా భావించవలయును. మరియు కార్యవర్గ సభ్యుల ఎన్నికల గురించి మహాసభ తేది 31-12-1967ను నిర్ణయించబడినది.

కార్యవర్గము వారి పక్షమున

ఎమ్ మజహారుల్లాహామిద్

బి. ఎస్ సి,

కార్యదర్శి

(ఆర్. 4636)

బీహార్ మంత్రి వర్గం రాజీనామా చేయాలని ఎమ్.పి.సిన్హా వాదన

ముజఫర్ పూర్, నవంబర్ 24 (యు.ఎన్.ఐ.)

బీహార్ లో రాజకీయ అస్థిరతను అంతమొందించేందుకై కాంగ్రెస్, లోకదళ్ మిశ్రమ ప్రజాల అధికార పక్షమైన సంయుక్త విధాయక్ దళ్ శాసనసభలో బలాబలాలు తేల్చుకోవాలని లెజిస్లేటర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ ఎమ్. పి. సిన్హా నిన్న ఇక్కడ కోరారు.

పశ్చిమ బెంగాల్, హర్యానా పరిణామాలవల్ల ప్రోత్సాహం పొందిన ఆయన ఈ వాదనను తిరిగి లేవదీశారు. ఆటువంటి పరిస్థితులే ఇక్కడ కూడా ఉన్నందున తన కైకాముగా బీహార్ ముఖ్యమంత్రి శ్రీ మహామాయా ప్రసాద్ రాజీనామా చేయడమే గౌరవప్రదం కాగలదని ఆయన అన్నారు.

ప్రస్తుతమంత్రివర్గం మెజారిటీలో ఉన్నదని. అట్టి ప్రభుత్వపాలనను ఇంతకాలం కొనసాగనీయడమనేది కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర గవర్నర్ నిర్ణయించాలని ఆయన అన్నారు.

బెంగాల్, హర్యానా గవర్నర్ల చర్యను సమర్థిస్తూ బీహార్ లోకూడా అట్టి చర్య అవసరమని ఆయనఅన్నారు.

పచ్చేనెల 15న చర్చలు విఫలమైతే సమ్మె

కంటోన్మెంటు సిబ్బంది నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 24

కంటోన్మెంట్ బోర్డు ఉద్యోగులను కేంద్రప్రభుత్వోద్యోగులుగా గుర్తించి కేంద్రంతో సమానంగా వేతనాలు, పావిడెంట్ ఫండ్ కొరకు వేతనం 8-1/8శాతం కొత్తగా చ్యుటి వైద్యసౌకర్యంకల్పించి పక్షంలో దేశంలోని 64 కంటోన్మెంట్ బోర్డుల ఉద్యోగులు సమ్మెచేస్తారని కంటోన్మెంట్ బోర్డు ఉద్యోగుల జాతీయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కె. డి. బక్షి నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

ప్రభుత్వాధికారులతో ఇంతవరకు జరిపిన చర్చల వల్ల ఎట్టి ఫలితం కనుగూడ లేదనీ వచ్చేనెల 15వ తేదీన రక్షణ శాఖ అదనపుకార్యదర్శితో తుదిసారిగా చర్చలు జరుపనున్నామనీ ఈ సారి చర్చలు విఫలమయితే సమ్మె తప్ప వేరే మార్గం లేదని శ్రీ బక్షి చెప్పారు.

భీమదేవరపల్లి మిత కార్యాలయంపై విద్యార్థుల దాడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ నవంబరు 24

కరీంనగర్ జిల్లా ముల్కనూరులో సమ్మె చేస్తున్న విద్యార్థులు భీమదేవరపల్లి వంటయతినిమితి కార్యాలయంపై దాడి జరిపి ఆ కార్యాలయంలోని కొన్ని రికార్డులను ధ్వంసం చేసినట్టు నేడు ఇక్కడకు అందిన అధికార సమాచారం ద్వారా తెలియవచ్చింది.

తెలంగాణా ప్రాంత లోని ఉన్నత పాఠశాలవిద్యార్థులందరూ ఫీజు ఎక్కువ చేసినందుకు నిరసనగా సమ్మె చేస్తున్నారు.

వేములవాడలో విద్యార్థులు ఆర్. టి. సి బస్సులపై రాళ్లు రువ్వారు. కరీంనగర్ జిల్లాలోని ఎల్కతుర్తి. ముల్కనూర్ గ్రామాలలో బస్సులను ఆపివేశారు. మలంగూర్ లో విద్యార్థులు విధి దీపాలను పగుల గొట్టారు.

ఇజ్రాయిల్‌ను గుర్తించి చర్చలు జరపడానికి నాసర్ తిరస్కృతి

కైరో, నవంబర్ 24 (పి.టి.ఐ.)

"ఎంత కష్టనష్టాలు కలిగినా ఇజ్రాయిల్ నౌకలను సూయజ్ కాలువ గుండా పయనించనీయబోమని, ఆ దేశాన్ని గుర్తించబోము. చర్చలు జరపబోము" అని ఐక్యఅరబ్ రిపబ్లిక్ పార్లమెంటులో అధ్యక్షుడు నాసర్ ప్రకటించారు.

"మన నుండి బలప్రయోగంతో గ్రహించినదాన్ని, బలప్రయోగంతోనే తిరిగి రాబట్టుకొంటాము" అని ఆయన ప్రకటించగా సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

ఐక్యఅరబ్ రిపబ్లిక్ తన సాయుధ బలాలపాటవాన్ని పెంపొందించుకొని, తాను ఎంచుకొన్న సమయంలో ఎంచుకొన్నచోట దాడి జరిపేస్థితిలో ఉండాలని ఆయన అన్నారు.

పశ్చిమ ఆసియాలో శాంతికై ఐక్యరాజ్యసమితి యత్నాలపట్ల తన నిస్పృహను ఆయనవ్యక్తంచేశారు. అమెరికా ఒత్తిడులను ఆయన నిరసించారు. అమెరికా ఎంతగా ఒత్తిడిచేసినా భారతదేశం అరబ్‌లకు అండగా దృఢంగా నిలిచినది అని ఆయన అన్నారు.

భారత ప్రధానిచేసిన యత్నాలకు ఇటీవల కైరో సందర్శించినందుకు ఆయన కృతజ్ఞత తెలిపారు

కాము సైనికంగా సన్నద్ధమయ్యేవరకు అరబ్‌లు పరిస్థితినివివమింపచేయరాదని ఆయన అన్నారు,

భద్రతామండలి తీర్మానంఅస్పష్టంగా ఉన్నదని ఆయన అన్నారు

"ఇజ్రాయిల్ తో సంప్రదింపులుజరపరాదు. శాంతిసంధిపై సంతకాలు చేయరాదు పాలస్తీనా సమస్యకు భగ్నకలుగనీయరాదు" అన్న ఖార్టూమ్ శిఖరాగ్ర సభ నిర్ణయాన్ని ఆయన పునరుద్ఘాటించారు

ఐక్యఅరబ్ రిపబ్లిక్ పార్లమెంటులో సోమవారమూ ఆయన యిలా అన్నారు:-"ఇటీవల ఖార్టూమ్‌లో జరిగిన అరబ్ శిఖరాగ్ర సభనిర్ణయాలకు వేము కట్టుబడిఉన్నాము. అందుచేత ఇజ్రాయిల్‌ను గుర్తించడం, సంప్రదింపులుజరపడం, శాంతి నెలకొల్పుకోవడం ప్రసక్తే లేదు."

ఆక్రమిత అరబ్ భూభాగాలన్నిటి నుండి ఇజ్రాయిల్ బలాలు పూర్తిగా వైదొలగడం విషయంలో రాజీలాడే ప్రసక్తి లేదు అనికూడా ఆయన అన్నారు.

"యుద్ధానికి మనం వ్యతిరేకులం గనుక రాజకీయ పరిష్కారం సాధనకు గల శాంతియుతమార్గాలన్నిటిని ప్రయత్నిస్తాం

కాలం అరబ్‌లకు అనుకూలంగా ఉన్నది. వారివద్దకు క్రమంగా రోజు కన్నా సర్వసిద్ధాలా అరబ్ సాయుధ బలాలు పెంపొందుతున్నాయి గత జూన్‌లో జరిగిన 6 రోజుల యుద్ధానికి ముందున్నదానికన్నా అరబ్ సైన్యాలు నేడు మరింత బలవత్తరంగా ఉన్నాయి

పోరాటంలో ఓడిపోయిన మాట వాస్తవమేకాని పరాజితులమని మనం భావించడంలేదు.

ఇటీవల కాము గైకొన్న చర్యలు సమర్థిస్తూ యుద్ధానికి పూర్వం జాన్సాయుత పదవులలో ఉన్నవారు తమ సంపదలను ఎలా ఆర్జించుకొన్నదీ సంజాయిషీ చెప్పుకోవలసి ఉన్నదని ఆయన అన్నారు.

పరిణామించిన ఇజ్రాయిల్ నౌకలు ఎన్నటికీ సూయజ్ ద్వారా పయనించలేవు. ఇది పాలస్తీనా సమస్యకు సంబంధించినది తప్ప ఇటీవల యుద్ధానికి చెందినదికాదు.

ఇటీవలి పరిణామాలను ప్రత్యేకించి భద్రతామండలి తీర్మానాన్ని చర్చించేందుకు అరబ్ శిఖరాగ్రసభ జరగడం అవసరమని భావిస్తున్నాము.

ఇజ్రాయిల్‌తో జరిగిన యుద్ధంలో ఐక్యఅరబ్ రిపబ్లిక్‌కు కలిగిన జననష్టం వివరాలు ఆయన తెలిపారు. 10 వేల మంది సైనికులు 1500 మంది అధికారులు మరణించారు. 5 వేల మంది సైనికులు. 600 మంది అధికారులు బైదీలుగా పట్టుబడినారు.

పశ్చిమాసియాకు సమతి ప్రత్యేక ప్రతినిధి

స్వీడన్ దౌత్యాధికారి గన్నార్ జారింగ్ పశ్చిమాసియాకు సమితి ప్రత్యేక ప్రతినిధిగా ఉఠాంట్ నియమించారని. సభ్యదేశాల ఆమోదం పొందవలసి ఉందనీ తెలుస్తున్నది.

జారింగ్ ప్రస్తుతం మాస్కో లో స్వీడన్ రాయబారిగా ఉన్నారు.

భద్రతామండలి మొన్న రాత్రి ఆమోదించిన తీర్మానం అమలు కై గైకొనవలసిన చర్యలను గురించి పశ్చిమాసియా దేశాలను సందర్శించి ఆయా ప్రభుత్వాలతో సమితి ప్రతినిధి చర్చలు జరపవలసి ఉన్నది.

కర్నూలు ఉస్మానియా కాలేజి విద్యార్థులసమ్మె

కర్నూలు నవంబర్ 24 (పి.టి.ఐ.)

గత మార్చినెలలోను ఇటీవల సెప్టెంబర్ లోను జరిగిన పబ్లిక్ పరీక్షలలో ఇచ్చిన కెమిస్ట్రీ పరీక్షాపత్రలో ప్రశ్నలనము నామ మార్పు చేసినందుకు నిరసన ప్రకటిస్తూ స్థానిక ఉస్మానియా కళాశాల విద్యార్థులు నిన్నటినుండి సమ్మెచేస్తున్నారు

సత్యసాయి సేవా సమితి అధ్వర్యాన పేదలకు అన్నదానం

సికిందరాబాద్ నవంబర్ 24

ఆదివారం నవంబర్ 26 ఉదయం 7 గంటలకు అంజలీటాకీస్ వద్ద భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యాన పేదలకు అన్నదానం జరుగుతుంది వారు స్మరణ పాటిస్తూ సమకూర్చిన బియ్యం గృహస్థుల ఇళ్ల నుండి సేకరించి ఈ అన్నదానం చేస్తున్నారు.

నిజామాబాద్ పురజనుల సౌకర్యార్థం

కెనరా బ్యాంక్ లిమిటెడ్

పూర్వపు ఆవరణ నుండి:

నిజామాబాద్, గంజ్ సమీపమున కుమారగల్లీలోని 7-9-877 నుండి 879 సువిశాలమైన నూతన ఆవరణకు తరలించబడుచున్నది.

నూతన ఆవరణలో 27-11-67 నుండి బ్రాంచి పని చేయుటకు ప్రారంభమగును

(Saba)

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్ కార్యాలయం

టెండర్ నోటీస్

దిగువ తెల్పిన పనులకు, హైదరాబాద్ డివిజన్, జైళ్ళ డివిజన్, సికింద్రాబాద్ డివిజన్, రిజిస్టర్డ్ కంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండర్లు కోరుచున్నారు.

వరుస సంఖ్య	చేయవలసిన పని పేరు	కంట్రాక్టు స్వరూపం	కంట్రాక్టు విలువ	ధరావతు 2 1/2%	పూర్తిచేయవలసిన గడువు	డాక్యుమెంటు కొనుట కడరభాస్తు డాక్యుమెంట్ ఖరీదు	డాక్యుమెంటు కొనుట కడరభాస్తు వచ్చవలసిన డాక్యుమెంట్లు ఆఖరుతేది.	టెండర్ యిచ్చేతేది
1.	వర్కిల్ నెం. 12 కవాడిగూడ మండి మ్యాలోయ్‌గూడకు 6"+9" ఎస్ డబ్ల్యు. జి. పైపులైన్ వేయుట	కె-2	19 400/-	485/-	3 నెలలు	5/-	23-11-67	4-12-67
2.	సికింద్రాబాద్. కండోజి బజార్ లో వరదనీటి డ్రెయిన్ నిర్మించుట.	కె-2	12.125/-	304/-	3 నెలలు	5/-	"	"
3.	వర్కిల్ నెం. 8. సికింద్రాబాద్. పాతబోయ్‌గూడలో వరదనీరు-కమ్-మురుగు డ్రెయిన్ నిర్మించుట.	కె-2	10.321/-	259/-	2 నెలలు	5/-	"	"
4.	వర్కిల్ నెం. 16 సికింద్రాబాద్. బూరుగుచెట్టి బజార్. మారుతి వీధిలో వరదనీటి డ్రెయిన్ నిర్మించుట.	కె-2	9.984/-	249/-	2 నెలలు	5/-	"	"
5.	సికింద్రాబాద్. ఆదయ్యనగర్ బ్లాక్ లో 6" అండర్ గ్రౌండ్ సీవర్ వేయుట.	కె-2	9,700/-	242/-	2 నెలలు	5/-	"	"
6.	వర్కిల్ నెం. 14 సికింద్రాబాద్. మినర్వాటాకీసు వద్దులో వరదనీటి డ్రెయిన్ నిర్మించుట.	కె-2	9.166/-	230/-	2 నెలలు	5/-	"	"
7.	వర్కిల్ నెం. 3 సికింద్రాబాద్. శేలాపీగూడ. లస్కర్ లైన్లలో వరదనీరు-కమ్-మురుగు డ్రెయిన్ నిర్మించుట.	కె-2	8.556/-	214/-	2 నెలలు	5/-	"	"
8	సికింద్రాబాద్ రంగరేజ్ బజార్ లో వరదనీరు- కమ్ - మురుగు డ్రెయిన్ నిర్మించుట	కె-2	7.566/-	190/-	2 నెలలు	5/-	"	"
9	సికింద్రాబాద్ కండోజి బజార్ లో వరదనీటి డ్రెయిన్ నిర్మించుట.	కె-2	6 014/-	152/-	ఒకటిన్నర నెలలు	5/-	"	"
10.	సికింద్రాబాద్. బొక్కల గూడలో 6" అండర్ గ్రౌండ్ సీవర్ వేయుట.	కె-2	3 689/-	93/-	ఒక నెల	5/-	"	"
11.	సికింద్రాబాద్ పాట్ మార్కెట్ లో పైప్. నెం 7-2-725 నుండి 7-2-754 వరకు 6" డ్రైనేజి సీవర్ వేయుట.	కె-2	3 152/-	79/-	ఒక నెల	5/-	"	"
12.	సికింద్రాబాద్ కండోజి బజార్ లో వున్న అస్పాల్ట్ పర్చేస్ లో 4" మందం సిసిస్లాబ్ వేయుట	కె-2	5.300/-	133/-	ఒకటిన్నర నెలలు	5/-	"	"
13.	సికింద్రాబాద్. పావుబజార్. లాలాగుడి ఆలయం వెనుక 2 1/2" మందం పాలాదురాయి పరుచుట.	కె-2	3.010/-	76/-	ఒక నెల	5/-	"	"
14	సికింద్రాబాద్. టెండర్ స్క్వేర్ రోడ్ లో రాబ్లర్ ప్రింటింగ్ ప్రెస్ నుండి పైప్. నెం. 1-8-167/7. వరకు 4" మందం పేవింగ్ రోడ్ వేయుట	కె-2	7 600/-	190/-	ఒకటిన్నర నెలలు	5/-	"	"
15.	సికింద్రాబాద్. మహంకాళి పోలీసు స్టేషన్ నుండి మహాత్మాగాంధీ రోడ్ క్లాక్ టవర్ గార్డెన్ వరకు మజాక్ రోడ్ వెడల్పు చేయుట	కె-2	14 000	350/-	2 నెలలు	5/-	"	"
16	సికింద్రాబాద్ బేగంపేటలో రామ్‌లాల్ బిల్డింగ్ వెనుక రేవన్ పాపు నుండి చౌక ధర అన్నప్రతి వరకు మెటల్ రోడ్ వేయుట.	కె-2	4.000/-	100/-	ఒకటిన్నర నెలలు	5/-	"	"
17.	బన్సీలాల్ పేట సెట్లర్స్ కాలనీ. అమ్ముగూడలో 2 1/2" మందం పాలాదురాయి పరుచుట.	కె-2	5.000/-	125/-	"	5/-	"	"
18.	రంగరేజ్ బజార్ లో మహంకాళి గుడి ఎదుట 1 1/2" మందం అస్పాల్ట్ రికార్పెటింగ్ పని (రిశాల్).	కె-2	4 600/-	115/-	"	5/-	"	"
19.	కుమ్మరగూడలో అస్పాల్ట్ ప్యాచ్ పర్చు (రిశాల్)	కె-2	4.850/-	122/-	"	5/-	"	"
20.	దుర్గాబాస్ వీధిలో పైప్. నెం. 7-2-303 నుండి 7-2-344 వరకు వాటర్ పైపు లైన్ వేయుట.	కె-2	2 900/-	73/-	ఒక నెల	5/-	"	"
21.	బేగంపేటలో పూర్వపు కస్టమ్స్ ఆఫీసు వెనుక ప్రాంతంలో పర్చేస్ డ్రెయిన్ నిర్మించుట.	కె-2	8 950/-	224/-	2 నెలలు	5/-	"	"
22.	బేగంపేటలో పూర్వపు కస్టమ్స్ ఆఫీసు వెనుక లాకు అవతలి పైపు పర్చేస్ డ్రెయిన్ నిర్మించుట.	కె-2	12.050/-	302/-	3 నెలలు	5/-	"	"

1. అడిషనల్ కమిషనర్ తరపున అడిషనల్ సిటీ ఇంజనీర్ చే టెండర్లు 5-12-67 మధ్యాహ్నం 4గంటల వరకు తీసుకొని, అదే రోజు సాయంత్రం 4-30 గంటలకు తెరువబడును.

2. షెడ్యూల్స్‌తో టెండర్ డాక్యుమెంటుపైన 7వ కాలంలో చూపిన వగదు పైకంచెల్లించి 4-12-67న మధ్యాహ్నం 3-00 నుండి 5-00 గంటల వరకు యీ కార్యాలయం నుండి పొందవచ్చును. 8వ కాలంలో చూపిన ప్రకారం పదరుపైకం సికింద్రాబాద్ డివిజన్ మున్సిపల్ ట్రెజరీలో చెల్లించాలి ఎట్టి పరిస్థితులలోను యీ పైకం తిరిగి చెల్లించరు.

3. ధరావతు పైకం నగదులో సికింద్రాబాద్ డివిజన్ మునిసిపల్ ట్రెజరీలో 1-00 గంటలోపు చెల్లించి పదరువివరం టెండర్ డాక్యుమెంట్ లో పేర్కొనాలి.

4. ఇంతకుముందు పంపినయెడల ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికేట్ జతపరుచవలెను.

5. పని మధ్యదాము డిటెయిల్డ్ స్టాండర్డ్ స్పెసిఫికేషన్ ప్రకారం నిర్వహించాలి.

6. ఏ కారణం చూపక ఏ టెండరయినా లేదా అన్ని టెండర్లు నిరాకరించేహక్కు. మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్, అడిషనల్ కమిషనర్ లేదా పేరుపొందే అధికారి గలిగియున్నారు'

పం. డి వి. ఎస్ రెడ్డి

అడిషనల్ సిటీ ఇంజనీరు

ఎమ్. సి. హెచ్. సికింద్రాబాద్ డివిజన్

ఆయుర్వేద పరీక్ష ఫలితాలు

HYDERABAD, Nov. 24

The following is the provisional list of Register numbers of successful candidates in the Board Examinations, held in October 1967:

AYURVEDA PRAVEENA

(B.A.M. & S.) — 1st Year

PASSED: 2 only.
COMPLETED: 3 4 5 6 7 8 9 10 11 12 13 14 15 16 17 18 19 20 21 22 23 25 26 27 and 28 only.

IInd Year

PASSED: 32 only.
COMPLETED: 42 43 45 46 47 49 50 51 52 53 54 55 57 58 59 60 62 63 65 66 67 69 70 71 72 73 74 75 76 78 and 79 only

IIIrd Year

PASSED: 80 81 82 83 85 87 88 90 91 92 93 94 95 and 96 only.
COMPLETED: 98 and 99 only.

IIIrd Year
(Old Regulations)

COMPLETED: 100 101 102 and 103 only.

IVth Year

PASSED: 104 105 106 107 108 109 110 and 111 only.
COMPLETED: 112 113 114 115 116 117 118 and 119 only.

IIIrd Professional
"Ayurveda Visharada (G.C.A.M.)"
Nil

IIIrd Professional
G.D.I.M.
COMPLETED: 122 only.



పెజావర్ మఠంస్వామి ఇటీవల నగరానికి వచ్చినప్పుడు ఆయనకు ఆహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ బాబూరావు 14 వేలరూపాయలనిధిని సమర్పించినదృశ్యం

కాకినాడనుండి చేపల దిగుమతి నిలిపివేత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 24

కాకినాడనుండి ప్రభుత్వం దిగుమతి చేస్తున్న సముద్రపు చేపలకు నగర లో గిరాకీలేనందున ఈ చేపల దిగుమతిని నిలిపివేశారు.

కాకినాడనుండి సముద్రపు చేపలను తెప్పించడం ఆగస్టునెలలో ప్రారంభించారు. ఈ చేపలను తెప్పించడానికై హోలుగు రిఫ్రిజిరేటెడ్ వ్యాన్లు వినియోగించారు. ఈ చేపల దిగుమతి నిలిపివేయడంతోఈవ్యాన్లునిరూపయోగంగా మూలకు పడినవి.

డివిజనల్ పంచాయతీఆఫీసర్ల పదవుల రద్దుకు యోచన

యంత్రాంగం పునర్ వర్గీకరణకు పరిశీలన జరుగుతున్నదని తోట రామస్వామి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ నవంబర్ 24

డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ పదవుల రద్దుకు, చిన్నచిన్న పంచాయతీలు కొన్నిటిని కలిపివేసే ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును నియమించే ఉద్దేశంతో పంచాయతీ రాజ్ పరిపాలన పునర్వ్యవస్థీకరణ గురించి రాష్ట్ర ప్రభుత్వం పరిశీలన జరుపుతున్నది

పంచాయతీరాజ్ శాఖమంత్రి శ్రీ తోట రామస్వామి కేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ పదవులను రద్దుచేసిన తర్వాత ఇలా పంచాయతీ ఆఫీసర్లు, పంచాయతీ విస్తరణ అధికారులు పంచాయతీ పంస్థల నిర్వహణపై పర్యవేక్షణ జరుపుతారని చెప్పారు,

ప్రస్తుతం డివిజనల్ పంచాయతీ ఆఫీసర్లు 70మంది ఉన్నారు. వారిలో 48 మందికి ప్రమోషన్ కాని. ప్రత్యామ్నాయ ఉద్యోగాలుకాని ఇవ్వాలని పంకల్పం. తక్కిన 22మందిని పంచాయతీ విస్తరణ అధికారులుగా వారి హోదాను తగ్గించడం జరుగుతుంది. ఈ రెండుచేత యంత్రాంగం వల్ల పరిపాలన సువ్యవస్థితంకావడమేకాక, కొంత వరకు పరిపాలనా వ్యయం కూడా తగ్గుతుందని మంత్రి తన దృఢ విశ్వాసంప్రకటించారు.

చిన్న చిన్న పంచాయతీలు కొన్నిటిని కలిపి ఒకే గ్రూపుగా పరిగణిస్తారు ఈ కార్యక్రమం రెండుదశలలో అమలు జరుగుతుంది. మొదటిదశలో మనూరు జిల్లాలోని పంచాయతీలకు 1060 మంది గ్రూపు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను నియమిస్తారు. రెండవదశలో మరో పన్నెండువందల మంది గ్రూపు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను నియమిస్తారు రాష్ట్రంలో మొత్తం పంచాయతీల సంఖ్య 16వేలు. పంచాయతీల పునర్వర్గీకరణ ద్వారా. ప్రస్తుతం ప్రమోషన్ అవకాశాలు అంతగా లేని గ్రామ సేవకులకు గ్రూపు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా నియామకానికి అవకాశం ఏర్పడుతుంది. విస్తరణ అధికారులుగాను. జి. డి. ఓలుగా కూడా ప్రమోషన్కుఅవకాశంఉంటుంది రాష్ట్రంలో ప్రస్తుతం 5900 మంది గ్రామ సేవకులు ఉన్నారని ఆయన వివరించారు

పన్నులు వసూలు చేయడంలో సర్పంచ్లకు చిక్కులు ఏర్పడుతున్నాయనీ పన్నులు వసూలుచేయనివారిపై ప్రభుత్వం కఠిన చర్యలు విధిస్తున్నదనీ అందువల్ల గ్రూపు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల నియామకం అవసరమేర్పడినదనిఆయన చెప్పారు.

గ్రూపు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విధులను గురించి తెలుపుతూ పన్నులువసూలు చేయడమేకాక; తమతమ అధికార ప్రాంతంలో అన్నిరకాల పథకాలు కార్యక్రమాల నిర్వహణ బాధ్యత వారిపై ఉంటుందని అన్నారు.

పంచాయతీరాజ్ సంస్థలకు సాలీనా మంజూరుచేస్తున్న గ్రాంట్ట మొత్తాన్ని 4 కోట్ల రూపాయల నుండి నిధుల కొరత దృష్ట్యా ఈసంవత్సరం 34కోట్లకు తగ్గిస్తారనీ ఆయన తెలిపారు.

మంత్రుల పర్యటనలు

రెవెన్యూ పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ వి. బి. రాజు నవంబర్ 27 నుండి 30వ తేదివరకు విశాఖపట్నం శ్రీకాకుళం జిల్లాలలో పర్యటిస్తారు. ఈ సందర్భంలో మంత్రి ఈ రెండు జిలాలలో అవావృష్టికి గురైన ప్రాంతాలను సందర్శించి అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకుంటారు.

* * *

ప్రణాళిక, న్యాయ వాణిజ్యశాఖల మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి 27వ తేదిన హైదరాబాదు నుండి అర్మూర్ వెళ్ళి స్థానిక కళాశాలను సందర్శిస్తారు. తరువాత నిజామాబాదు వెళ్ళి అచ్చటి మహిళా కళాశాలనూ పిమ్మట కామారెడ్డి వెళ్ళి అచ్చటి ఆర్ట్స్ సైన్స్ కళాశాలనూ సందర్శిస్తారు. ఆదేరోజు రాత్రి రాజధానికి తిరిగివస్తారు.

* *

కమ్యూనికేషన్ల శాఖమంత్రి శ్రీ జె. నరసింగరావు నవంబరు 27 వ తేదీన హైదరాబాదు నుంచి విశాఖపట్నం వెళ్తారు. మరుసటిరోజు పాలేరు ప్రాంతానికి నిర్మించిన వంతెనకు ప్రారంభోత్సవంచేస్తారు. నర్సీపట్నంలో సూపర్ మార్కెటును ప్రారంభిస్తారు. తరువాత తన గేదు వెళారు. మర్నాడు అనంతగిరి, అరకులోయలను సందర్శిస్తారు. 29వ తేదిన రాజధానికి చేరుకుంటారు.

దక్షిణ దేశంలో ప్రఖ్యాతిగాంచిన

28వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం

ముకరంజాహిరోడ్, హైద్రాబాద్-ఆంధ్ర.

1-1-68 నుండి 10-2-68 వరకు

మీరుకూడా తప్పక పాల్గొనండి :

ముందుగా ప్లానుప్రకారం మీ స్టాల్ నిర్మించండి

స్టాల్స్కు దరఖాస్తు తీసుకొనే ఆఖరు తేది 30-11-67

అమూల్యమైన ఆభరణాల వేలం

బాంబే హైకోర్టు సొలిసిటర్స్, వాచా అండ్ కంపెనీ ద్వారా పవర్ ఆఫ్ అటార్నీ పొందిన ప్రకారం బాంబే శ్రీ మోహన్‌లాల్ షా సూచనల ప్రకారం, సికింద్రాబాద్ మారేడపల్లి నివాసి శ్రీ ఎమ్. శంకర్ రావ్ బి. ఎ. ఎల్. ఎల్. బి. (సుప్రీమ్‌కోర్టు అడ్వొకేట్) పర్యవేక్షణ, సమక్షంలో శ్రీ చున్నాలాల్ ఎన్-షా అక్షనీర్స్ బాంబేవారిచే అమూల్యమైన ఆభరణాలు వేలం వేయబడును:

26-11-67 ఆదివారం ఉదయం 10-30కు

పెర్సిస్ హోటల్

సికింద్రాబాద్

వజ్రాలు, వైడూర్యాలు మరకత మాణిక్యాలతో పొదిగిన ఆభరణాలు, నెక్లెస్‌లు గాజులు చెవిమ్మలు, ఉంగరాలు, ముక్కుపుడకలు, మొదలగు ఆకర్షణీయమైన అసలు నమూనాలు గలవి.

ఆభరణాల పరిశీలన

ఆదివారం ఉ॥ 8-30 నుండి 10-00 గం॥

గమనిక: ఆభరణాలన్నిటిపైన బంగారం కారట్లు నిబంధనలు లేవు మరియు గ్యారంటీ గల అసలైనరాళ్ళు.

చున్నాలాల్ ఎన్. షా-

అక్షనీర్స్



ఎక్కడ

లైఫ్‌బాయ్

వున్నదో అక్కడ ఆరోగ్యము వున్నది

లైఫ్‌బాయ్ తో స్నానము మీకు అత్యంత ఆరోగ్యవంతమైన హాయి గొలుపుతుంది. లైఫ్‌బాయ్‌లో దిత్తపమైన నల్బులో వుండ వలసిన అన్ని సుగుణములే గాక ఇంకా ఎన్నియో వున్నవని మీరు తెలిసికొందురు.

లైఫ్‌బాయ్ ముక్కకిలోగల క్రిములను కడిగి వేస్తుంది

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

LINTAS-L. 51-80 TL

వాణిజ్యభూమి

నగర స్టాక్ మార్కెట్‌లో వజీర్ సుల్తాన్ ప్రిఫరెన్స్ షేర్ల ధర తగ్గుదల

హైదరాబాదు, నవంబరు 24

హైదరాబాదు స్టాక్ మార్కెట్‌లో నేడు వజీర్ సుల్తాన్ ప్రిఫరెన్స్ వాటాల ధర 2.00 తగ్గి 74-00 వద్ద చేతులు మారాయి. మిగిలిన అన్నీ కంపెనీల వాటాల ధరలు క్రిందటి ముగింపుధరల స్థాయిలోనే ఉన్నాయి.

(ముగింపు ధరలు నవంబరు 24)

ఆర్డినరీ వాటాల జాబితా:

బ్యాంకులు: ఆజమ్‌జాహి 27-00; ఎస్. బి. కె 1-00; సిమెంట్స్ 6-62; ఉస్మాన్ షాహి 15-00 సూర్యలక్ష్మి 11-00; ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-00; కృష్ణ బ్యాంక్ 100-00; తెలంగాణా స్పిన్నింగ్ 10-00; విజయా స్పిన్నింగ్ 10-00; ఆంధ్రా బాటన్ 100-00; మదనపల్లి స్పిన్నింగ్ 25-00; సూపర్ స్పిన్నింగ్ 100-00.

కెమికల్స్:- కెమికల్ అండ్ ఫార్మాస్యూటికల్స్ 10-50, కెమికల్ అండ్ పెర్టిలైజర్స్ 6-00 బయో కెమికల్ అండ్ సింథెటిక్స్ 3-10 కోరమండల్ ఫెర్టిలైజర్స్ 9 12. హిందుస్థాన్ పోలిమర్స్ 100-00.

పేపర్స్:- సిర్పూర్ పేపర్ 11-00 ఆంధ్రప్రదేశ్ పేపర్ 100-00.

సుగర్స్:- నిజామ్‌సుగర్ 89-66.

ఇంజనీరింగ్:- అల్విన్ మెటల్స్ 11-25. మోడ్రన్ ఇండియా 11-25, ఆంధ్రా ఫౌండ్రి 11-00.

మిశ్రమ జాబితా:- పెంగ రేడియో కాలరీస్ 8-40, వజీర్ సుల్తాన్ 20 62 తుంగభద్రా ఇండస్ట్రీస్ 13-08, హైదరాబాదు రోలర్ ఫ్లోర్ 5-75. హైదరాబాదు అస్బెస్టాస్ సిమెంట్ 32-00 పన్యమ్ సిమెంట్స్ 92-00, ఇండియన్ డెటోనేటర్స్ 108-83, ఆటోఫిన్‌లిమిటెడ్ 45-00. శ్రీరామ్ రిఫ్రిజిరేషన్ 10-00, ఉషాఫ్లోర్ 10-00, ఫెరో అల్లాయ్స్ 100-00.

ప్రిఫరెన్స్ వాటాల జాబితా:-

బ్యాంక్ స్టాక్స్:- సిర్పూర్ పేపర్ 6 శాతం 125-00, ఎమ్మిగనూరుస్పిన్నింగ్ 9.6 శాతం100-00 సూర్యలక్ష్మి కాటన్ 9.5, శాతం 100-00, సిర్పూర్ బ్యాంక్ స్టాక్స్ 9.6 శాతం 100-00, తెలంగాణా స్పిన్నింగ్ 9.3 శాతం 10-00 విజయాస్పిన్నింగ్ 9.5. శాతం100-00 ఆంధ్రాకాటన్ 9.5 శాతం 100-00; మదనపల్లి స్పిన్నింగ్ 9.5 శాతం 0-00, సూపర్ స్పిన్నింగ్ 10 శాతం 100-00

మిశ్రమజాబితా:- నిజామ్‌సుగర్ 5 శాతం 15-25; 4 శాతం 13-25; సిర్పూర్ పేపర్ 6 శాతం 80-00; ఆంధ్రప్రదేశ్ పేపర్ 9.5 శాతం 100-00; వజీర్ సుల్తాన్ 7 శాతం 74-00; పన్యమ్ సిమెంట్ 9.3 శాతం 92-55; ఆంధ్రా ఫౌండ్రి 9 5 శాతం 100-00; ఉషా ఫ్లోర్ 10 శాతం 100-00; ఫెరో అల్లాయ్స్ 5 శాతం 100-00.

గవర్నమెంట్ సెక్యూరిటీలు:- ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1976) 88-00; 4 1/2శాతం(1974) 88-00; 4 1/4 శాతం (1970)90-00; 1972) 91-00; 4 శాతం (1968) (4-00 (1969) 92-00; (1971) 96-00; 5 1/2 శాతం (1977) 80-00: (1978) 91-00 5 3/4శాతం 91979 91-00. హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1968) 97-00.

విద్యుచ్ఛక్తిబాండ్లు:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవిద్యుచ్ఛక్తిబాండ్లు 4 1/4శాతం (1970) 92-00; 4 3/4 శాతం (1975) 94-00; 5 శాతం (1976) 92-00; (1977) 87-00: (1978) 100-00.

డిబెంచర్లు:- తుంగభద్ర ఇండస్ట్రీస్ 7 శాతం (1974) 900-00.

రైల్వేలు:- ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 210-00; ఎస్. ఎస్. రైల్వే 6 శాతం 220-00.

నగర మార్కెట్

హైదరాబాదు, నవంబర్ 24

రెడీ ధరలు

అముదాలు	141-00
అముదం	81-25
వేరుశెనగ	124-00
వేరుశెనగ మూట	81-50
వేరుశెనగ పిట్టు	88-50

యూనిట్ ధర

బొంబాయి, నవంబర్ 24

రేపటిరోజున యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిటు అమ్మకపు ధర 10-25 వద్ద, తిరిగి కొనుగోలు ధర 10-00వద్ద మార్పులేకుండా ఉంటాయి.

బొంబాయి స్టాక్ మార్కెట్

బొంబాయి, నవంబర్ 24

బొంబాయి స్టాక్ మార్కెట్‌లో వ్యాపారం నేడు మందకొడి ధోరణిలోనే సాగింది. కాకా ఇంజినీరింగ్ వాటాలధర స్వల్పంగా కిరుగుదల ధోరణికన్న ఎరవడిమినహాఇతర కాకా షేర్లధరలు క్రిందటి ముగింపు ధరల స్థాయిలోనే ఉన్నాయి ముగింపుధరలు స్వల్పంగా మిశ్రమధోరణిలోఉన్నాయి

స్టీల్‌లో కాకాజాబితాలో 96-50 నుండి 96-10కిక్షీణించి చివరకు మార్పులేక దాదాపు 96-10వద్ద ముగియగా 14-52 వరకూ పెరిగిన ఇండియన్ ఐరన్ వాటాలధర చివరకు 14-44కిక్షీణించి

కెమికల్స్‌లో సెంచరీమిల్స్ వాటాలధర ప్రారంభంలో 521 50కి పెరిగి ఆపైన 519 00కి తగ్గి చివరకు 519-50వద్ద ముగిసింది 480-00వద్ద లేతులు మారిన సాండర్ వాటాలధర నిదానంగా 477-50వద్ద ముగిసింది. బొంబాయి డైయింగ్ 52-20వద్ద నిదానంగా ముగియగా సుమారు 177-00 వద్ద నిలకడగా ఉంది కోహినూర్ 171-00కి తగ్గింది.

మిశ్రమ జాబితాలో కాకా ఇంజనీరింగ్ 1-00 హెచ్చుగా 194-50వద్ద ప్రారంభమై 195-50కి పెరిగి చివరకు 195 00వద్ద ముగిసింది. కాకాజాబితాలో మరకత తగ్గుదల చూసి 43-25వద్ద ముగియగా అసోసియేటెడ్ సిమెంట్స్ 129-25కి కాకా కెమికల్స్ 21-48కి తగ్గాయి. ఇండియన్ డైస్టఫ్ 195-50 వద్ద ప్రిమియర్ కన్స్ట్రక్షన్ 182-00 వద్ద మార్పు లేకుండా ముగిసాయి గ్వాలియర్ రేయాన్స్ 23-40కి, వోల్టాస్ 214-00కి సిండియా స్టీమ్ 14-75కి. హిందుస్థాన్ మోటార్స్ 12-50కి, ప్రీమియర్ ఆటో 55-00కి స్వల్పంగా పెరిగాయి. నేషనల్ రేయాన్స్ పారంభంలో 402-00కి పెరిగి చివరకు 1-50 పెరుగుదలతో 399-00 వద్ద ముగిసింది.

నగదు జాబితాలో సిఫెట్స్ అండ్ కెమికల్స్ వాటాల ధర 89-00కి పెరగగా సౌత్ ఇండియా విస్కోజ్ 112-50కి పెరిగింది.

మొత్తంమీద వ్యాపారం చాలా స్వల్పంగా జరిగి రోరణి నిదానంగా ఉంది.

మద్రాసు స్టాక్ మార్కెట్

మద్రాసు నవంబరు 24

మద్రాసు స్టాక్ మార్కెట్‌లో ఈ వారాంతపు వ్యాపారం నేడు కూడా ఏమీ మెరుగుపడలేదు. క్లియర్డ్ జాబితాలోని రెండు కంపెనీల వాటాలలో మాత్రం వ్యాపారం జరిగింది

సుగర్స్‌లో దక్కన్ సుగర్స్ వాటాలధర 5 పైసలు తగ్గింది.

మిశ్రమ జాబితాలో ఇండియా సిమెంట్స్ వాటాలధరకూడా 5 పైసలు తగ్గింది.

ముగింపుధరలు (నవంబరు 24)

వాయిదా జాబితా:-

దక్కన్ సుగర్స్ 6-35, బ్లూమౌంటెన్స్ 2-23, కొచ్చిన్ మలబార్, 6-85. కప్పాలిడెటెడ్ కాఫీ 23-25 డాక్టర్ లానీవ్యాలీ 8-08. పెరియకరమలై, 3-60 లక్ష్మీ 57-50, మధుర 15-35. సౌత్ ఇండియా విస్కోజ్ 111-00. టావెన్కూర్ రేయాన్స్ 11-90 అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 10-93 అశోక్ లిల్యాండ్స్ 5-40, దాల్మియా సిమెంట్స్ 10-10, ఇండియా సిమెంట్స్ 5-20 మెట్టూర్ కెమికల్ 7-40.

బ్యాంకులు: ఇండియన్ బ్యాంక్ 145-60; ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ 126-25 పంజాబ్ నేషనల్ బ్యాంకు 18 60.

సుగర్స్:-ఆంధ్రా 10-75 బాలారి 81-00 ఇ ఐ. డి. 17-30 కె. సి. పి. 11-70 మైసూర్ 11-12

రబ్బర్స్:-కైలాస్ 6-45 మలంకరా 22-75 రాజగిరి 15-00 వైకుంఠం 21-22

టీ:-దేవపోలా 21-50 హైరేంజ్ 10-50 హైల్యాండ్ 12-62 వాన్‌సుఖ్ 19-60 పార్క్ సైడ్ 38-40 పిరి మేడ్ 22-00 యునైటెడ్ నీలగిరి 18. 50.

కాఫీ: కాఫీల్యాండ్స్ 17-30 రాజేంద్ర 20-55.

కెమికల్స్:- జె. గురూరావులెన్స్ 114-00. బకింగ్ హామ్ 93-50 కోయంబత్తూర్ కాటన్ 102-00, కోయంబత్తూర్ పయోనీర్ 115-00 ధనలక్ష్మి 118-00, మెట్టూర్ 156-00 ప్రిమియర్ 112-50 రామ్ జ్యోతి 57-75 వాసంత 98-00 వెంకటేశ్ 92-80

సిమెంట్స్:- బిరిస్సా 9-38

కెమికల్స్:- ఫ్యాక్స్ 6-40. తిరువాన్కూరు కెమికల్స్ 19-87.

ట్రాన్స్పోర్ట్స్:- స్టాండర్డ్ మోటార్స్ 9-75. ట్యూబ్ ఇన్వెస్ట్మెంట్స్ 128-00.

మిశ్రమజాబితా:- బిన్నీ 169-71 కార్బొరండమ్ 155-00. మద్రాస్ రబ్బర్ 12-55. ప్రాక్టర్ ఇండియా 126-00. కెమ్‌ప్లాస్ట్ 48-50. యునైటెడ్ బ్రెవరీస్ 10-55 వెస్టర్న్ ఇండియా ప్లైవుడ్స్ 134-00 ప్యారిక్ నెట్వర్క్స్ 2-28

బొంబాయి మార్కెట్

శుక్రవారం, 24-11-1967

వెండి రెడి	660-00
అవంగాలు	385-00
మిరియాలు	196-00
పాదరసము	7750-00
పుదీన	84-00
కర్పూరం	27-00
కొబ్బరినూనె	66-00

నూనెగింజలు రెడీ

వేరుశెనగ పప్పు	75-00
నిజాం	76-00
కొరమాండల్ రెడి	80-00
వేరుశెనగ మూట	38-00
అవిసె చిన్నవి	87-00
అవిసె పెద్దవి రెడి	92-00
అవిసెనూనె రెడి	88-75
అముదాలు (మద్రాసీ)	73-00
అముదాలు పెద్దవి	72-00
అముదం మొదటి	35-75
అముదం రెండవ	32-75

కంపెనీల 1956 చట్టం, 485 సెక్షన్ ప్రకారం

నోటీస్

సికింద్రాబాద్, డీసెల్ కార్పొరేషన్ (సికింద్రాబాద్) ప్రైవేట్ లిమిటెడ్. సభ్యులవార్షిక సర్వసభ్య సమావేశం. (రిజిస్టర్డ్ కార్యాలయం. 148 రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదు నందు) 1-9-1967 శుక్రవారం సాయంత్రం 4-00 గంటలకు జరిపి. హాజరైన సభ్యులు దిగువ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించారు.

1. కంపెనీల 1956 చట్టం 484 సెక్షన్ ప్రకారం కంపెనీని వాలంటరీగా మూసివేయుటకు సభ్యులు ప్రత్యేక తీర్మానం ద్వారా నిర్ణయించారు.

2. శ్రీ వి. టి. కిషన్‌రావును వేతనంపై లిక్విడేటర్ గా నియమించుటకు నిర్ణయించారు.

వి. టి. కిషన్‌రావు.

లిక్విడేటర్.

మీ దగ్గర యోగ్యమైన ప్లానులుంటే, మీకు మేము ద్రవ్యసహాయమిస్తాము.

డిట్టమైన ప్రాజెక్టు, దానికి కావలసిన సాంకేతిక పరిజ్ఞానం, సమర్థంగా నడపగల శక్తి మీదగ్గరుంటే, మమ్ములను వెంటనే కలుసుకోండి. మీస్వంత లఘు పరిశ్రమ నెకదానిని ప్రారంభించడానికి మేము తోడ్పడతాము.

స్టేట్ బ్యాంక్ సేవ నిమిత్తం

S. 328 A. TL



ఒక మంచి స్టార్టరు క్రమమైన నీటి సరఫరాను ఎలా సాధ్యపరుస్తుంది ?

ఒక మంచి స్టార్టరు మీ పంపు సెట్టుయొక్క మోటారును పాడవకుండా రక్షణ యిచ్చుట ద్వారా క్రమమైన నీటి సరఫరాను సాధ్యపరుస్తుంది. ఇలా సమృద్ధిగల పంటకు ఒక మంచి స్టార్టరు ఎంతో ముఖ్యము. కనుక ఓవర్‌లోడింగ్ జరిగినపుడు లేక సప్లయి ఓల్టేజి తక్కువగా ఉన్నప్పుడు మీ మోటారు కాలిపోకుండా చూచుకోండి. ఎల్‌టి-ఎల్‌కె టైప్ ఎమ్‌కె-1 వైన డైరెక్ట్-ఆన్-లైన్ లేక స్టార్-డెల్టా స్టార్టరును వాడండి.

LK

స్విచ్‌గియర్ డివిజన్

లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్

పి. ఒ. బాక్స్ 278, బొంబాయి-1 • పి. ఒ. బాక్స్ 619, కలకత్తా-16

పి. ఒ. బాక్స్ 323, న్యూ ఢిల్లీ-1 • పోస్ట్ బ్యాగ్ 5247, మద్రాసు-3

SWT 707

14 వ సంయుక్తవారం

శ్రీ విశాలాంధ్ర సమర్పించు

నిఖిల్ కంబైన్స్

అగ్నిదొర

దర్శకత్వం: బి.వి. శ్రీనివాస్ సంగీతం: విజయకృష్ణమూర్తి

కాంతారావు, సత్యనారాయణ, భారతి, విజయలలిత, ధూళిపాళ రాజబాబు, జయశ్రీ,

సుభాష్-ముషీరాబాద్ సెలెక్టు-బోలారం

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

జి.ఆర్. టాకీస్-హనుమకొండ ప్రభాత్-నిజామాబాద్

పూరా రిలీజ్

జయప్రదమైన 4వ సంయుక్త వారం

"హృదయాన్ని కదిలించే సన్నివేశాలు హుషారు కలిగించే నృత్యాలు వీనులవిందైన సంగీతం"

పెద్దక్కయ్య

దిల్‌షాద్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్ లక్ష్మి వరంగల్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

ఉషా రిలీజ్

జయప్రదమైన 14వ సంయుక్త వారం

"శ్రీకృష్ణభగవానుని లీలలు అతిరమ్య రమ్యంగా చిత్రించిన అత్యుత్తమ పౌరాణిక చిత్రం"



శ్రీకృష్ణావతారం

దీపక్-హైదరాబాద్ అంజలి-సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 1-45, 5-45, 9-30

మరియు రామా వరంగల్ అశోక నిజామాబాద్ సుందర్ ఖమ్మంమెట్

ఉషా రిలీజ్

11వ సంయుక్త వారం

కడుపుబ్బనవ్విస్తూ చేసే హాస్యరస ఘట్టాలు గల విస్తృతాత్మక చిత్రం

తా॥ పహిదారెహమాన్, నిరూపరాయ్, బేబిఫరీద, నజీర్ హుసేన్ ప్రాణ్

జమరుద్ హైదరాబాద్ ఆషా హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు అసలు ఆట ప్రారంభం 2-30, 6-00, 9-15

కాంట్రా బంగారు పూతగా దిలీపు

3 వ వారం

అప్సర భాగ్యనగర్ ప్రకాష్-గుల్బర్గా

మరియు నాజ్-వర్ధన్ విజయ రిలీజ్

కలకత్తా కాల్పులు

(1వ పేజీ తరువాయి)

మరణించారు. మరో నలుగురు గాయపడ్డారు

కలకత్తా యూనివర్సిటీ ప్రాంతంలో ఒక జీపును కూడా తగుల బెట్టారు.

నగరంలోని ఉత్తర, దక్షిణ భాగాలలో ఎటువంటి సంఘటనలు జరగలేదు.

సాయంకాలం 5 గంటల తరువాత నగరంలో ఎటువంటి సంఘటనలు జరిగినట్లు సమాచారం అందలేదని శ్రీ సేన్ చెప్పారు.

కర్ఫ్యూ పొడిగింపు

జాదవపూర్ ప్రాంతంలో నేటి సాయంకాలం 6-30 గంటలనుండి రేపు ఉదయం 5 గంటల వరకు, టెహాలాపోలీసు స్టేషన్ ప్రాంతంలో నేటి రాత్రి 8 గంటల నుండి రేపు ఉదయం 5 గంటల వరకు కర్ఫ్యూ విధించారు. ఈ ప్రాంతాలలో నిన్న కూడా కర్ఫ్యూ అమలు జరిగింది.

పోలీసు జీపు, అమ్మునిషన్ వ్యాన్, ముచ్చిపాడా జోరా సంకో పోలీసు స్టేషన్ల ప్రాంతాలలోకూడా కర్ఫ్యూ కొనసాగుతున్నది.

కలకత్తా 24 పరగణాల జిల్లాలలోని సదర్ సబ్ డివిజన్, బారాకాలలో నేడు నిర్బంధాజ్ఞలు మూడవ రోజుకు ఈ మూసివేతకు నిన్న ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

కలకత్తా యూనివర్సిటీని కూడా నేడు మూసివేశారు.

ప్రభుత్వ బస్సులపై దాడి జరగడం వల్ల నేడు పొద్దు గుంకక ముందే బస్సుల రాకపోకలను అధికారులు నిలిపివేశారు.

ట్రాములనుకూడా నిలిపి వేశారు

బంగారుపాళెం బ్లాక్‌లో యువజన సమితి స్థాపన

చిత్తూరు, నవంబర్ 24

చిత్తూరు జిల్లా బంగారుపాళెం పంచాయతి సమితి జనసంబంధశాఖ (ప్రజా సంబంధ సమాచారశాఖ) ఆధ్వర్యాన ప్రథమంగా బ్లాక్ స్థాయిలో యువజన సమితి ఏర్పాటైనది. శ్రీ గుండాల రామకృష్ణయ్య జనసంబంధశాఖ సహాయాధికారి (యస్ ఇ.టి.) గ్రామ స్థాయి కార్యకర్తల సహాయంతో యువజన సమితి స్థాపించారు. ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి 40 గ్రామీణ యువజన సంఘాల అధ్యక్షులు హాజరయ్యారు.

మండల విశాఖోద్యోగి శ్రీ యు. శ్రీనివాసులు వాయుడు మాట్లాడుతూ సమితి అధ్యక్షుడు సహస్తూ యువజన సంఘాలు అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

శ్రీ గుండాల రామకృష్ణయ్య ఉపన్యసిస్తూ మండల యువజన సమితి ద్వారా గ్రామీణ యువజన సంస్థలు సహకార సమన్వయాలు పాటించుకొని సమితి ప్రాంతంలో యువజన సంక్షేమ కార్యక్రమాన్ని విజయవంతంచేసుకోవాలన్నారు.

దిగువ తడకర సర్పంచ్ శ్రీ గల్లా రామచంద్ర నాయుడుగారు యువకులనుద్దేశిస్తూ ప్రథమంగా మండల యువజన సమితిని స్థాపించినందుకు హర్షం వెలిబుచ్చారు. గ్రామాలలో కులమత భేదాలు వివక్షతలు కలుగ అంతమొందించేందుకు పేదవర్గాలకు సహాయం చేసేందుకు కృషి చేయాలని ఉద్బోధించారు.

శ్రీయుతులు టి. పాంచశివరావు వ్యవసాయ విస్తరణాధికారి) డా॥ కె. మురళీమోహన్ రెడ్డి (ప్రభుత్వ వైద్యశాఖ విస్తరణాధికారి), పి. కె. సౌందరరాజన్ (సహకార శాఖ విస్తరణాధికారి) గారు అభివృద్ధి కార్యక్రమాలలో యువకుల పాత్రను గురించి మాట్లాడారు.

ఈ క్రింది వారు యువజన సమితి కార్యవర్గానికి ఎన్నికైనారు.

అధ్యక్షుడు: శ్రీ యస్. పాంచశివ రెడ్డి (సర్పంచులు) ఉపాధ్యక్షులు: శ్రీ యస్ శ్రీరాములురెడ్డి (పుత్తమది) శ్రీ యం. బి. రెడ్డెప్ప బంగారుపాళెం (సర్పంచ కార్యదర్శి: శ్రీ కె. రామప్పులు నాయుడు దిగువ మామిడి) సంయుక్త కార్యదర్శులు: శ్రీ పి. ధనంజయరెడ్డి తొకసర శ్రీ యస్. రంగారెడ్డి (వ్యవసాయ పరిశోధకుడు) శ్రీ కె. ఆర్. ఓబుల్ రెడ్డి (జిల్లెడుపల్లె)

అవిశ్వాస తీర్మానం

(1వ పేజీ తరువాయి)

ఆటో కాంగ్రెస్ సభ్యులు కేకలు వేశారు.

"ప్రమాదకరమైన ప్రకటనలు"

సైన్యం పాత్రపై కొందరు ప్రతిపక్ష సభ్యులు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ఇటువంటి ప్రకటనలు బాధ్యతారహితమైనవి ప్రమాదకరమైనవి అని ఆమె అన్నారు. "మన సైన్యం పాత్ర దేశ భక్తి పూరితంగాను, వీరోచితంగాను ఉన్నది" అని ఆమె చెప్పినప్పుడు పలువురు సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

తమ సైన్యం గురించి శామీ అవమానకరంగా మాట్లాడేవారికి ఆత్మ విశ్వాసంకూడా లేదని వారి కేకలు నిస్పృహతోకూడినవని ఆమె అన్నారు.

Printed by K. R. Pattabhiram, B. A., for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastry.

సాయంకాలానికల్లా బస్సులన్ని డిపోలకు వెళ్ళిపోయాయి.

సిల్గాకు 21 కిలోమీటర్ల దూరంలో మన్నహృదయపూర్ వద్ద రైలుపైకి ఫిష్‌ప్లేట్ తొలగించిన స్వల్పసంఘటన తప్ప తూర్పు రైల్వేపై మరో అవాంఛనీయ సంఘటన ఏదీ జరగలేదు.

శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని ముఖ్యమంత్రి డాక్టర్ పి.సి. ఘోష్ విజ్ఞప్తి చేశారు.

అదనపు శిస్తులెక్కల తయ్యారీలో తొందర ప్రమాదకరం

సిరిపోలు శ్రీనివాసరావు హెచ్చరిక

హైదరాబాద్, నవంబరు 24

అదనపు శిస్తులెక్కలు తయారుచేయడం అదరాబాదరాగా పూర్తిచేసినట్లయితే భూ ప్రాసాల సమయంలో జరిగినట్లే అనేక తప్పులు జరిగి ఇటు రైతులకు అటు ప్రభుత్వానికి ఉభయ నష్టాలు జరగగలవని, ప్రస్తుతం రికార్డులు తయారు చేయడంలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించడానికి తెలంగాణ జిల్లాల కలెక్టర్లు, పత్రికా విలేకరుల సంఘ జిల్లాశాఖల అధ్యక్ష కార్యదర్శులతో ఒక సమావేశం సత్వరంగా ఏర్పాటు చేయడం మంచిదని తెలంగాణ పత్రికా విలేకరుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ సిరిపోలు శ్రీనివాసరావు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

స్కేలు హెచ్చింపుకొరకు సాధించడానికి కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపు నందుకొని నవంబర్ 29 నాడు లాల్బాగ్ భవన్‌లో జరిగే ప్రత్యేక మహాసభలో సంఘ సభ్యులు, అభిమానులు అందరూ పాల్గొనాలనికూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

నియమావళి సవరించి కేంద్రసంఘపునర్నిర్మాణం జరుగువరకు కోరికల సాధనకై సర్వ సభ్య సమావేశంలో ఎన్నికైన కార్యాచరణ సమితి ఆదేశాలను పాటిస్తూ సమితిని సంపూర్ణంగా సమర్థించాలనికూడా ఆయన సంఘ సభ్యులకు విజ్ఞప్తిచేశారు.

పశ్చిమ యూరోపులో బంగారానికి విపరీతమైన గిరాకి

లండన్, నవంబరు 24 (ఎ.పి)

పశ్చిమ యూరప్ బులియన్ మార్కెట్‌లో బంగారంకోసం గిరాకి విపరీతంగా పెరిగిపోయింది. జనం ఎగబడి బంగారం కొనేస్తున్నారు.

ఘెరావ్ పద్ధతులపట్ల పోస్టుగ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థుల వ్యతిరేకత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 24

వైద్యకళాశాల విద్యార్థులు "ఘెరావ్" పద్ధతులకు పూనుకొనడాన్ని పోస్టుగ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థుల రాష్ట్రసంఘం నిరసించినది.

వైద్య విద్యాభ్యాసం పాడిగా కొనసాగాలంటే అధ్యాపకులు విద్యార్థుల మధ్య సత్సంబంధాలు ఉండాలనీ ఘెరావ్ వంటి పద్ధతులవల్ల ఈ సత్సంబంధాలు దెబ్బతింటాయనీ పోస్టుగ్రాడ్యుయేట్ వైద్యవిద్యార్థులసంఘం ఆమోదించిన తీర్మానంలో పేర్కొంటారు.

రోడ్డురవాణాపై ఒకేచోట పన్ను విధింపునకు సూచన

కెస్కర్ సంఘం నివేదిక

కొద్ది రోజుల్లోనే సమర్పణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 24

దేశంలో రోడ్డురవాణాపై పన్నుల వ్యవస్థను క్రమబద్ధీకరించడం గురించి పరిశీలనలు జరిపిన కేస్కర్ సంఘం సిఫార్సులకు తుది రూపం ఇవ్వడం జరిగింది ఈ సంఘం నివేదికను కొద్దిరోజుల లోనే కేంద్ర రవాణా మంత్రిత్వశాఖకు సమర్పించనున్నారు.

ఈ సంఘం చివరి సమావేశంలో పాల్గొనడానికై ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షుడు, ఈ సంఘం సభ్యుడైన శ్రీ ఎస్. ఎ. అయ్యంగార్ నేడు ఢిల్లీ వెళ్ళారు. ఆయన ఆదివారం హైదరాబాద్‌కు తిరిగివస్తారు

ఈ సంఘాన్ని కేంద్రప్రభుత్వం 1965 సంవత్సరంలో ఏర్పాటు చేసింది. మాజీ మంత్రి శ్రీ బి.వి. కేస్కర్ ఈ సంఘానికి అధ్యక్షుడుగా ఉన్నారు ఈ సంఘం ఇదివరకే ఒక తాత్కాలిక నివేదికను సమర్పించింది.

రోడ్డురవాణాపై బహుముఖమైన పన్నులు విధింపును రద్దుచేయాలన్నది ఈ సంఘం ముఖ్యమైన సిఫార్సు అని తెలుస్తున్నది. ఒకేచోటపన్ను విధించాలని ఈ సంఘం సూచించినట్టు కన్పిస్తున్నది.

ఈ సంఘం సిఫార్సులను కేంద్రప్రభుత్వం ఆమోదించి, అమలుజరిపినట్లయితే దేశంలో రోడ్డు రవాణా వ్యవస్థకు ఎంతో ఉపకారం జరిగగలదని శ్రీ శ్రీ అయ్యంగార్ నేడొక ఇంటర్వ్యూలో చెప్పారు.

నిజామాబాద్ జిల్లా వైద్య సిబ్బంది సంఘం కార్యదర్శి నిరాహారదీక్ష

హైదరాబాద్, నవంబర్ 24

నిజామాబాద్ జిల్లా ఆరోగ్య వైద్య సిబ్బంది సంఘం కార్యదర్శి శ్రీ తులసిరామ్, సిబ్బంది ఉద్యోగాలను క్రమబద్ధీకరించడానికి చర్యలు గైకొనవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ వారే వారే ప్రకటనలు ప్రచురించి నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించినట్లు నేడు ఇక్కడ పోలీసు ముఖ్య కార్యాలయానికి అందిన వార్తలనుబట్టి తెలియవచ్చింది

పారీ అధ్యక్షపదవికి పోటీపై యువసభ్యుల నిర్ణయం వాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ 24 (పి.టి.ఐ)

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి తమ బృందం పక్షాన అభ్యర్థిని పోటీ పెట్టే విషయమై నిర్ణయం ప్రకటనకొద్దిరోజుల పాటు వాయిదా వేసుకొన్నట్లు యువ పార్లమెంటు సభ్యుల బృందం ప్రతినిధి శ్రీ చంద్రశేఖర్ ఎమ్. పి. వెల్లడించారు.

గతకొద్ది రోజులుగా సంఘటనలు ఒత్తిడి దృష్ట్యా తాము నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నట్లు ఆయన చెప్పారు

శివసేనను నిషేధించే యోచన లేదని చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 24 (పి.టి.ఐ)

శివసేన చట్టవిరుద్ధమైనదిగా ప్రకటించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని దేశీయాంగ వ్యవహారాలమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

శివసేన సాగిస్తున్న జాతివిద్రోహకార్యకలాపాలపట్ల శ్రీ పి. డి. మణి ఇంకా ఇతర సభ్యులు ఆందోళన ప్రకటించగా ముందు ఆ ఉద్యమం వల్లకలిగే దుష్పరిణామాలను ప్రజలకునచ్చజెప్పాలని శ్రీ చవాన్ అన్నారు.

పౌరుషం లేని మహారాష్ట్ర కార్మికులలో విస్తారంగా వ్యాపించి ఉన్న విరుద్యోగాన్ని కొందరు వ్యక్తులు వినియోగించుకొంటున్నారని ఆయన అన్నారు.

శివసేనవల్ల జాతీయ సమైక్యతకు హానికలుగుతున్నమాట వాస్తవమేనని శ్రీ చవాన్ అంగీకరించారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూనే ఉన్నదని తగుపాత్రాధారులున్న వ్యక్తిగత కేసులలో రాష్ట్రప్రభుత్వం చర్యలుగైకొంటూనే ఉన్నదని బొంబాయి పౌరజనీనతను ఉమ్మడి సంస్కృతిని కాపాడటానికి అవసర చర్యలు గైకొనగలమని మహారాష్ట్రముఖ్యమంత్రి ప్రజలకు హామీ ఇచ్చారని ఆయన అన్నారు.

మితవాద కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రశాఖ కార్యవర్గ సమావేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 24

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు (మితవాద) పార్టీ కార్యవర్గం ఈనెల 19వ తేదీనుండి 22వ తేదీవరకు ఇక్కడ సమావేశమై, పెరుగుతున్న ధరలు, పంటలు పండక పోకడం అధికమవుతున్న నిరుద్యోగ సమస్యలపట్ల తీవ్ర ఆందోళనను వ్యక్తపరచారు

ఇప్పటికే ఎక్కువగా ఉన్న భూమి శిస్తును ఇంకా ఎక్కువ చేయడంపట్ల ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శిస్తూ ఈ అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా పోరాటం జరిపడానికి పక్షాలు ఏకం కావాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులలోగల అశాంతిపట్ల కమిటీ ఆందోళనను ప్రకటిస్తూ ప్రభుత్వ విద్యార్థుల సమస్యలను సామరస్యంతో పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేసింది.

ప్రజాస్వామ్య విధానాలను తోసిరాజని పశ్చిమబెంగాల్‌లో, కేంద్రప్రభుత్వం యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని కూలగించడంపట్ల కమిటీ తీవ్ర ఆక్షేపణను ప్రకటించినది.

సమితిలో పెకింగ్ ప్రాతినిధ్యానికి ఫ్రెంచి ప్రతినిధి సమర్థన

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 24 (రాయిటర్)

కొమింగ్‌టాంగ్ చైనాను అర్హరాజ్యంగా తీసి ఆ స్థానంలో పెకింగ్ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం ఇవ్వాలని ఐక్యరాజ్య సమితి సర్వసమితిసభలో ఫ్రాన్స్ నిన్న కోరినది

అమెరికా వాదానికి పూర్తిగా భిన్నమైన ధోరణిని అనుసరిస్తూ చైనా ప్రాతినిధ్య సమస్యపై నిర్ణయానికి సాధారణ మెజారిటి చాలునని ఫ్రెంచి ప్రతినిధి ఆద్రాండ్ బెరార్డ్ అన్నారు.

చైనా ప్రాతినిధ్య సమస్యను "ప్రాధాన్యం గలసమస్యగా" ప్రకటించవలసిందని కోరుతూ అమెరికా మరి 14 దేశాలు నిన్న జనరల్ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాయి "ప్రాధాన్యంగల సమస్యగా" ప్రకటించే పక్షంలో ఆమోదానికి మూడవ వంతు సభ్యుల మద్దతు అవసరమవుతుంది ఆధిక్యంగా కమ్యూనిస్టు చైనాకు సమితిలో స్థానం లేకుండా చేయవచ్చు.

కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికపై రెండు రోజులలో నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 24 యుఎన్ఐ

వచ్చే సంవత్సరం కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అభ్యర్థి విషయమై అదివారంలోగా మరి నిర్ణయం గైకొనవున్నట్టు శ్రీ కామరాజ్ నేడు సూచించారు

తగిన అర్హత గల అభ్యర్థిని ఏకగ్రీవంగా నిర్ణయించడానికై లేదు అవసరమయితే ఆమోదానుకూడా ప్రధాని ఇందిరాగాంధీని కలసి చర్చలు జరుపగలనని శ్రీ కామరాజ్ నేడు ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

కొన్ని రాష్ట్రాలలో రాజకీయ పరిణామాలు, పార్లమెంటుకు సంబంధించిన వ్యవహారాలలో ప్రధాని ఇందిరాగాంధీ నిమగ్నమైయున్నారు కాబట్టి ఆమెను కలిసి చర్చలు జరుపడానికి వారం రోజులుగా శ్రీ కామరాజ్‌కు అవకాశం లభించలేదు.

పార్టీ అధ్యక్షపదవికి పోటీపడ్డామని ప్రకటించిన సంజీవ, పాటిల్‌లతోపాటు శ్రీ మోహన్ లాల్ సుఖాడియా, డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్, శ్రీ డి. సంజీవయ్య, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, డాక్టర్ చెన్నారెడ్డిగార్ల పేర్లు ఈ సందర్భంలో కాంగ్రెస్ వాదులు ప్రస్తావిస్తున్నారు.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం లీహోర్ ఎంపి శ్రీ విభూతి మిశ్రా రాజస్థాన్ మంత్రి, శ్రీ హరదేవ్ జోషి మధ్యప్రదేశ్ కాంగ్రెస్ కోశాధికారి శ్రీ ఆర్. యస్. పాండే నేడు శ్రీ కామరాజ్‌ను కలిసి చర్చలు జరిపారు.

'బ్రహ్మసూత్రార్థవివృతి' గ్రంథావిష్కరణ

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు, నవంబరు 24

ప్రామాణికమైన గ్రంథాలను అధ్యయనం చేయడం నేర్చుకోవాలనీ అవే మానవుని ఉన్నతపథంలో నడిపించేయగలవని ఈవాడున్న పరిస్థితులలో సనాతన ధర్మాన్ని ఆదేశాన్ని విరివిగా ప్రచారంచేయాలనీ స్వామి శివశంకరులు ఉద్బోధించారు.

బ్రహ్మశ్రీ వంగల వెంకటరామశాస్త్రిగారి "బ్రహ్మసూత్రార్థ వివృతి" గ్రంథావిష్కరణ పక్షధ్యాన సభ హిందూ, శ్రీ స్వామి శివశంకరులు పైవిధంగా ఉద్ఘాటించారు. పలువురు కవులు, పండితులు విద్వాంసులు, పత్రికలు పాల్గొన్నారు.

సాహితీ సమితి ఆధ్వర్యాన జరిగిన ఈ మహాసభలో "బ్రహ్మసూత్రార్థ వివృతి" అనే గ్రంథాన్ని ఆవిష్కరిస్తూ శ్రీ జన్మలమడక మాధవరామశర్మ లోకంలో పాండిత్యప్రకర్షలు మృగ్యమై పోతున్నారనీ ఇంతకన్న తీరని విషాదం భాషా వివయకంగా వేరొకటిలేదనీ అన్నారు. తెలుగు కవులు సంస్కృత గ్రంథాలను వేళం చదివి పాండిత్యాన్నలవరచుకోవాలనీ వారు భాష్యాన్ని అధ్యయనం చేయాలనీ, జాతి సంస్కృతి సత్యతత్వాలను పరిరక్షించే ఉత్తమ గ్రంథాల పరిశీలన ఈవాడు చాలా అవసరమనీ వారు.

శ్రీ వంగల వెంకట రామశాస్త్రి గారి "బ్రహ్మసూత్రార్థ వివృతి" గ్రంథంలోని వైశిష్ట్యాన్ని గూర్చి, ఇతర అంశాలను గూర్చి శ్రీయుతులు ఓరుగంటి సీతారామశాస్త్రి కోగంటి సీతారామాచార్యులు కలూరి వీరభద్రశాస్త్రి వంగలరామకృష్ణ శాస్త్రి గారలు సవివరంగా వివరించారు.

శ్రీ వెంకటరామశాస్త్రిలవారిని, రు. 116/-లతో నూతనవస్త్రాలతో శ్రీ పన్నాలలక్ష్మీనారాయణ సత్కరించారు.

తమకు జరిగిన సత్కారానికి గ్రంథావిష్కరణ సమావేశకర్తలకు కృతజ్ఞత తెలియజేస్తూ శ్రీ వంగల వెంకటరామశాస్త్రి ఉపన్యసించారు

అనంతరం శ్రీ వానిలాల పోమయాజులు వందన సమర్పణగావించారు.

నగరంలో నేడు

సాయంత్రం 5-30 గంటలకు శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయంలో శ్రీ బెల్లెనరసింహామూర్తి (హనుమకొండ) గానకచేరి జరుగుతుంది.

* * *

సాయంత్రం 6-30 గంటలకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సమీపం నీళ్ళట్యాంకు సెంటర్‌లో జరిగిన గ్రామ్యూనిస్టు నాయకులు మల్లూ మిహిర్ యెద్దిన్, తరిమెల నాగిరెడ్డి నండూరి ప్రసాదరావు యస్. యస్. పి నాయకుడు శ్రీ ఇద్రీస్ విశాల్ పిట్టి పనంగస్తారు.

అంజలి

రోజూ ఉదయం 10-30 కు

"రాజనర్తకి"

(కొత్త ప్రింటు)

ఎస్. టి. రామారావు, అంజలి, రాజనాల, ఆర్. నాగేశ్వరరావు

రేట్లు 0.50.1-00.1-40.1-80

27-11-67 నుండి స్వర్ణమంజరి

నేడే చూడండి!

అసాధారణ అపరాధ పరిశోధక చిత్రం

"ఏజెంట్ 505 ఫ్రమ్ బీరుట్ విత్ లవ్"

(కలర్, సినిమాస్కోప్)

ఫ్రెడరిస్టాఫర్ జెనివీవ్ గ్రూని,

నేడు రేపు 4 ఆటలు;

సవరంగ్-హైదరాబాద్

12-30, 3-30, 6-30, 9-30

నటరాజ్-సికింద్రాబాద్

1-00, 4-00, 7-00, 10-00

నేడే చూడండి!

భక్తప్రహ్లాద

(ఈస్ట్‌మన్ కలర్)

ఎన్. వి. రంగారావు అంజలి, జేబిరోజారమణి రేలంగి

తాజ్ మహల్-కింగ్

(మల్లేపల్లి, హైదరాబాద్)

రోజూ 3 ఆటలు:

3-00, 6-15, 9-30

నేడే చూడండి! నేడే చూడండి!!

సతీసులోచన

దర్శకత్వం: రజనీకాంత్

కాంతారావు, యస్. టి. రామారావు, యస్. వి. రంగారావు, కాంతారావు, రమణారెడ్డి, అంజలి సంధ్య పద్మిని.

సాగర్ హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

దివ్యదత్త రిలీజ్

11 వ సంయుక్త వారం

వేలాది ప్రేక్షకులు చూచుటకై వేచియున్న

అత్యుత్తమ జానపద చిత్రం

ప్రభాత్ హైదరాబాద్ అప్సర లాలీదర్వాజ చిత్రాణి సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

నవీన్ థియేటర్-వరంగల్ శ్రీనివాసమహల్-ఖమ్మంమెట్

నేడే చూడండి!

నేడే చూడండి!!

మోహన్ ఫిల్మ్స్

"దిల్ నే పుకారా"

(ఈస్ట్‌మన్ కలర్)

మహమూద్ హాస్యనటుని ఎమ్మెల్సీ రకుపుబ్బ నవ్విస్తుంది

దర్శకత్వం: మోహన్ సంగీత: కల్యాణ్‌జీ ఆనంద్‌జీ

శశికపూర్, రాజశ్రీ సంజీవ్ మహమూద్ హెలన్

రాగుల్ కృష్ణా నోబుల్ మనోహర్ కల్పన

(తొగాటూల్ ఎడిట్)

హైదరాబాద్ హైదరాబాద్ హైదరాబాద్ సికింద్రాబాద్ సికింద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30

(నేడు రేపు కల్పన థియేటర్‌లో స్త్రీలకు ప్రత్యేక వసతిలేదు)

జగత్ పిక్చర్స్ రిలీజ్